ఆంధ్రపత్రికలో
ప్రతి ఆదివారము
ప్రచురించుచున్న
మహాభారతము
తప్పక చదవండి!

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 48 సంచిక 218

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 11-11-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కావలయును
ప్రసిద్ధిగాంచిన భూలహరిణి
(పరిణామజాలము చేరుదుపు నొప్పులసముందు)కి
గ్రాహకులు కావలయును. కావలసినవారు వెంటనే
తెలియపరచిన వివరములు తెలుపబడును.
అనుభవ వైద్యశాల,
నెల్లూరు-2.

ప్రపంచరాజ్యాలసహకారానికిఒకఏడాదిపూర్తిగా వినియోగించాలి

అవకాశాలపరిశీలనకోసం ఒకసంఘాన్ని వేయవచ్చని సమితిలో శ్రీ నెహ్రూ సూచన

సహజీవనమో, సర్వనాశనమో తప్ప మానవ జాతికి మరోమార్గం లేదని ప్రధాని హెచ్చరిక

నిరాయుధీకరణ సమస్యపై ఒప్పందం కుదిరితే నేటి ఉద్రిక్తవాతావరణంలో మార్పు రాగలదని హామీ

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 11:

"అణ్వస్త్ర యుద్ధాన్ని నివారించటానికి మానవాళి తన సర్వ శక్తిసామర్థ్యాలనూ కేంద్రీకరించాలి కాని, మనుగడకై ఎలుకలవలె కంతల నాశ్రయించే మార్గాలనుసరించి ఆలోచించరాదు" అని ప్రధాని నెహ్రూ నిన్న ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభలో విజ్ఞప్తి చేశారు.

'సహకారమూ – సర్వనాశనమూ; శాంతియుత సహజీవనమా – సమస్తమూ నశించనమస్తియా – ఇదే ఈనాడు ప్రపంచంముందున్న ప్రశ్న. ఏదోఒకటి తేల్చుకోవాలి' అని అంటూ ప్రధానమంత్రి ప్రపంచానికి శాంతి అత్యంతావశ్యకమని వివరించారు. ప్రపంచ వ్యాప్తమైన సహకారాన్ని సాధించేందుకు ఐక్యరాజ్యసమితి ఒక సంవత్సరకాలాన్ని పూర్తిగా వినియోగించాలనీ ఇందుకుగల అవకాశాలు పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించేవిషయం సర్వప్రతినిధిసభ ఆలోచించాలనీ ప్రధాని సూచించారు.

[illegible] పరిశోధనకు కేటాయించిన సంవత్సరంలో సహకారంద్వారా అశేష శాస్త్రవిషయాలలో ప్రగతిసాధించటం జరిగిందనీ, అదేవిధంగా రాజకీయ ఆర్థిక సాంఘిక రంగాలలో సహకారం సాధించేందుకు కూడ ఒక సంవత్సరాన్ని కేటాయించాలనీ ప్రధాని నెహ్రూ సూచించారు.

'ప్రపంచం అంతా సంఘర్షణలతో నిండియుండదని, ప్రపంచంతా శాంతి సర్వత్రా నెలకొనునట్లు భావిస్తున్నారనీ బహుశః గొప్పగా చెప్పుకొన్నారు. కాని ప్రపంచ దేశాలమధ్య సహకారం అసలు ప్రధానమైన విషయం-దాన్ని గురించి అనుకునేవారు తక్కువ'

'గతసంవత్సరం ఐక్యరాజ్యసమితి అనేక క్లిష్టసమస్యల నెదుర్కొనవలసి వచ్చింది అందులో సమితి కార్యదర్శిగా ఉంటున్న శ్రీ హామర్షెల్డ్ మరణం ఒకటి' అంటూ ప్రధాన మంత్రి హామర్షెల్డ్‌కు శ్రద్ధాంజలి సమర్పించారు.

నూతన కార్యదర్శిగా ఎన్నికైన ఊ-థాంట్‌కు ప్రధాని స్వాగతం పలికి అభినందనలు తెలియచేశారు.

ఐక్యరాజ్య సమితికి అన్నిదేశాలూ సహకారం ఇవ్వాలంటూ, ప్రధాని భారత్ సమితితో పూర్తిగా సహకరించగలదన్నారు.

సమితి అంతరించిపోవ సక్రమంగాపని చేయకపోయినా ప్రపంచం ఎలా ఉంటుందా అనే ఆశ్చర్యం కలుగుతుందనీ, సమితి సమర్థంగా కృషి చేయటమే కాక సమితిలోని అన్నిదేశాలూ సమితిని బలపరచటంకూడ ఎంతో ప్రధాన విషయమనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ-థాంట్ మార్గదర్శకత్వంలో సమితి కానాటికీ బలపడ్డ ప్రపంచ శాంతికి దోహదం చేయగలదనీ, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలనుండి విదేశీ ఆధిపత్యాన్ని పూర్తిగా తొలగించగలదనీ ప్రధాని ఆశించారు

'ఈ విషయమై సర్వప్రతినిధి సభ భద్రతామండలి గత నెలలలో, దాదాపు ఒక సంవత్సరం పైచిలుకునుండీ కూడా చాల చర్యలు తీసుకొని తాము చేయగలిగింది చూపించాయి' అని ప్రధాని అన్నారు.

అయితే కొందరి ఆవరోధంవల్ల ఈ చర్యలు సాధించదగినంత ప్రయోజనాన్ని సాధించలేక పోయాయని శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారు.

'కాంగోలో సమితి బృహత్తర బాధ్యతను స్వీకరించింది. ఈ ప్రయత్నంలో సాధించే విజయం పైనే సమితి భవిష్యత్సామర్థ్యం అనేకవిధాల ఆధారపడి ఉంది' అని ప్రధాని వివరించారు. భారత్ తన సేవలు కొన్నింటిని సమితి అధీనాన కాంగోలో ఉంచిందనీ ఆ సేవల కృషి జయప్రదమైతే చూడాలనే ఆకాంక్ష భారత్‌కు ఉందనీ ప్రధాని అన్నారు. సమితి కార్యక్రమాలకు గీటురాయి కాంగో అని ఆయన అన్నారు.

గత సంవత్సరం సమితిలో అనేక జాతిదేశాలకు సభ్యత్వం లభించటం సంతోషదాయకమని శ్రీ నెహ్రూ అన్నారు.

అవుటర్ మంగోలియాకు సమితిలో ఎట్టకేలకు సభ్యత్వం లభించటం హర్షనీయమని ఆయన అన్నారు.

ఆఫ్రికన్ దేశాల ప్రాదుర్భావం ఈ శకంలోని ప్రధాన సంఘటన అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆఫ్రికన్ సమస్యలు పలనిమాత్రమున్న జాతి సమస్యలు కొనసాగి అభివృద్ధి చెందుతున్న ప్రజల సమస్యలనీ, అందువల్ల వాని ఎడల నిరాసక్తత కాక ఉత్సాహమే ప్రదర్శించాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

అంగోలాలోని పోర్చుగీసు దౌర్జన్యాలు భారత్ కేరుస్తున్నాయంగా ఉంటే మిగిలిన ఆఫ్రికన్ దేశాల కేలాగుంటుందో ఆలోచించాలని, అంటూ ప్రధాని అంగోలాలో ఇంకా నిలచి ఉన్న వలస సామ్రాజ్యశేషం శాంతియుతంగా తొలగింపబడుతుందని ప్రధాని ఆశించారు.

కాంగో కల్లోలానికి బయటివారి జోక్యమూ, ప్రోత్సాహమూ కారణమనీ, కటాంగానుండీ, కాంగోనుండీ విదేశీ శక్తులను తొలగించాలనీ ప్రధాని అన్నారు.

కాంగోలో సత్వర ఫలితాలిచ్చే చర్యలను అన్వేషించాలని ప్రధాని అభ్యర్థించారు.

ఆఫ్రికీయులు త్వరలో విజయం సాధించగలరనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

'వలసరాజ్యాలు ప్రపంచానికి పెద్ద సంఘర్షణలు సృష్టించకుండా మనుగడ సాధించలేవు. అయితే ఇంకొన్నాళ్ళ పెద్ద సమస్యాన్ని ప్రపంచం ఎదుర్కొంటున్నది. అది మానవాళి మనుగడ. యుద్ధమూ – శాంతి. ఈ సమస్యలను బిజ్జతోనే ఎదుర్కొనకపోతే భవిష్యత్తు బాధాకరంగా ఉంటుంది. అనివార్యమైనవిలయధ్వ ప్రపంచం తన ఎన్నికచేసుకోవలసి ఉంటుంది. ఇలాంటి పరిస్థితిని ప్రపంచం ముస్నెన్నడూ ఎదుర్కొనలేదు. ఈ వాస్తవాన్ని చాల ప్రభుత్వాలు పూర్తిగా గుర్తించక పోవటం ఆశ్చర్యకరం' అని ప్రధాని అన్నారు.

బెర్లిన్ జర్మనీతో సహా అనేక సమస్యలను ప్రస్తావించి ప్రధానమంత్రి 'ఏ దేశమూ యుద్ధాన్ని కోరటంలేదు. ప్రజలంతా శాంతినే పవిత్రత్వేయుంగా భావిస్తున్నారు. అందువల్ల ఈ సమస్యలన్నీ పరిష్కృతమౌతాయని నా నమ్మకం. అయితే ఈ సమస్యలన్నీ ఎందుకు పరిష్కారం కావటంలేదు. మరోవిధంగా జరిగితే పరిస్థితి మరీ వినాశకరంగా పరిణమిస్తుంది కాబట్టి. పెద్దరాజ్యం కానీయండి, చిన్నదేశం కానీయండి తన పరువు ప్రతిష్టలకూ ఆత్మగౌరవానికీ భంగంకలిగించే ఏ విషయానికీ లేదిక గా ఒప్పుకోరు. అందువల్ల ఏ పరిష్కారమూ ఒకరి గౌరవానికి భంగం కలిగించేదిగా ఉండరాదు' అని అన్నారు.

నిరాయుధీకరణ విషయంలో ఇంతవరకు జరిగిన చర్చలు మరొక పడ్డాన్ని తప్పక చూపించేందుకే జరిగాయి. కాని ఫలితాలను సాధించటానికి కాదని ప్రధానమంత్రి అన్నారు.

'సమగ్ర నిరాయుధీకరణ లేకుండా ప్రపంచం అశేష కాలం మనగలగటం అసాధ్యం. శాస్త్రవిజ్ఞానంలో ప్రపంచము బ్రహ్మాండమైన ప్రగతి సాధించింది. కాని ఈ అభివృద్ధి మానవాళి మనుగడకొఱకు వృద్ధికన్నా చాల ఎక్కువగా జరిగింది. 100, 200 సంవత్సరాల క్రితం జరలేనే ప్రజలు ఆలోచిస్తున్నారు. అణ్వస్త్రయుద్ధ ప్రమాదాలను గురించి వారు పూర్తిగా అర్థం చేసుకోలేదు. చేసుకుంటే ఈ ప్రతిష్టంభనలకు అవకాశంలేదు. ఆధునిక పరిస్థితులలో యుద్ధానికి తావులేదు. యుద్ధంవస్తే యుగయుగాలుగా మానవాళి నిర్మించుకున్న సర్వస్వమూ సర్వనాశనం కాకతప్పదు. అందువల్ల ఈ సమస్యను సత్వరంగా సాధించాలి' అని శ్రీ నెహ్రూ అన్నారు.

సాధారణ సమగ్ర నిరాయుధీకరణకు అగ్రరాజ్యాలన్నీ ఆమోదించాయనీ, ఈ విషయంలో అమెరికా రష్యా ప్రతిపాదనలలో చాలవరకూ సామ్యం ఉందనీ, అలాంటి సితిలో ఉభయ రాజ్యాలూ ఒప్పందం చేసుకొని ప్రపంచ పురోగతికి ఎందుకు ప్రయత్నించరాదనీ ప్రధాని ప్రశ్నించారు. బృహత్తరయుద్ధం సంభవిస్తే ఈనాడు ఏపక్షమూ విజయం సాధించలేదనీ సర్వనాశనం తప్పదనే వాస్తవాన్ని వివరించి ఇంకా ప్రాంతీయదృష్టితోనే ఆలోచనలు జరుగుతున్నాయని ప్రధాని అన్నారు.

అంగీకారం కుదిరేవరకూ విడిపోరాదనే నిర్ణయంలో అగ్రరాజ్యాలు ఈ సమస్యనుపరిష్కరించాలని శ్రీ నెహ్రూ సూచించారు.

నిరాయుధీకరణ జరిగితే ప్రపంచపరిస్థితి మొత్తం మారిపోగలదని ప్రధాని అన్నారు. అణ్వస్త్రపాటవపరీక్షలు చాలకాలం నిలిపివేయటం అవంతరం పునఃప్రారంభం కావటం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇందువల్లనే ప్రపంచపు ఆలోచనా సరళి యుద్ధోన్మాదమైందని శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారు.

ప్రపంచ రాజ్యాల విజ్ఞప్తులను పెడచెవిని పెట్టి రష్యా అణ్వస్త్రపరీక్షలు సాగిస్తున్నందుకు ఢిల్లీలోని విద్యార్థి సంఘాలవారు నిక్కమై సోవియట్ రాయబార కార్యాలయంముందు 9-వ తేదీన ప్రదర్శనలు జరిపినప్పటి చిత్రం.

మజిస్ట్రేట్ తీర్పు వినగానే కోర్టునుంచి నేరస్థుల పరారీ

హైదరాబాదులో విచిత్ర సంఘటన: ముద్దాయిల అరెస్టుకు మళ్లీ వారంట్లు జారీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10: ఫ్రెండ్స్ యూనియన్ క్లబ్ జూదపు అభియోగంలో నిన్న ఒక తమాషా జరిగింది. అయిదవ సిటీ మేజిస్ట్రేటు శ్రీ శేష్ రెడ్డి యిచ్చినతీర్పును వినటంతోనే క్లబ్ కార్యదర్శి ఆదమ్‌సేఠ్‌తో సహా మొత్తం 33 మంది నిందితులు న్యాయస్థానంనుంచి మాయమైనారు.

ఈఅందరుముద్దాయిలను అరెస్టుచేయవలసినదిగా న్యాయస్థానం వెంటనే వారంట్లు జారీచేసింది. సాయంత్రానికల్లా పోలీసులు, వీరిలో ముగ్గురు నేరస్థులను అరెస్టు చేయగలిగారు.

ఈ తీర్పు ఫలితంగా సికిందరాబాదులో నిర్వహింపబడుతున్న ఆరు క్లబ్బులు మూతపడ్డాయి.

ఇలాంటి క్లబ్బులు హైదరాబాదులో డజనుకుపైగా ఉన్నాయి. వీటిలో కొన్నిటిమీద జూద నిరోధక (గాంబ్లింగ్) చట్టంక్రింద న్యాయస్థానాల్లో అభియోగాలు గూడా నడుస్తున్నాయి.

మేజిస్ట్రేటు శ్రీ శేష్ రెడ్డి, ఫ్రెండ్స్ యూనియన్ సోషల్ క్లబ్ కార్యదర్శి ఆదమ్‌సేఠ్‌కు జూదగృహాన్ని నడుపుతున్నందుకు, జూదనిరోధ చట్టంలోని 4 వ సెక్షన్‌క్రింద మూడుమాసాల కఠిన శిక్ష రూ.500 జరిమానా, జూదమాడేందుకు జూదగృహంలోఉన్నందుకు 5 వ సెక్షన్ క్రింద ఒకనెల కఠినశిక్ష విధించారు.

మిగతా 32 మందికి చట్టంలోని 5 వ సెక్షన్ క్రింద తలా ఒక నెల కఠినశిక్ష విధించారు. క్లబ్బు సేవకులైన మరో ముగ్గురు ముద్దాయిలను నిర్దోషులని చెప్పి విడిచిపెట్టారు.

క్లబ్బుపై పోలీసులు దాడిచేసి నప్పుడు స్వాధీనం చేసుకున్న రు 2 వేలను జప్తు చేయవలసినదిగా మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

1961 మే 13 వ తేదీ రాత్రి ఫ్రెండ్స్ యూనియన్ క్లబ్బుమీద పోలీసులు దాడి జరిపినట్లు, ఆ సమయంలో అక్కడ జూదంఆడుతున్న ముద్దాయిల నందరినీ పోలీసులు అరెస్టుచేసి, రెండు వేల రూపాయల జూదపు పణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ప్రాసిక్యూషన్ వారు చెప్పినదానినిబట్టి తెలుస్తున్నది.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అమ్మదాలీ యీ అభియోగాన్ని దర్యాప్తు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటరీ శ్రీ ఆర్. కె. దేశ్‌పాండే ప్రాసిక్యూషన్ నిర్వహించారు. అడ్వకేటు శ్రీ వి. వి. యస్. కురేషి ముద్దాయిల తరఫున పని చేశారు.



"పైన బాల్కనీలో సెన్సారాఫీసరు గారోను–"

ఆఫ్రికారాజ్యాలకు కాంగో రాయబారం

లియోపాల్డ్ విల్లే, నవం 10; కాంగో కేంద్రప్రభుత్వానికి ఆఫ్రికారాజ్యాల సైనికసహాయం అర్థించడానికి కాంగో సంచారరాయబారి శ్రీ థామస్ కంజా నేడిక్కడనుంచి బయలుదేరి వెళ్లారు. ఇటీవల భారత్ సందర్శించిన శ్రీ కాంజా టునీసియా, ఘనా, మొరాక్కో, గినీ, తదితర దేశాలకు వెడతారు.

ఆఫ్రికారాజ్యాలకు అణ్వస్త్ర వినియోగం

ఇటలీ సవరణ: ప్రణాళికకు అనుగుణమేననివాదన

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), నవంబర్ 11:

ఆత్మరక్షణార్థం అణ్వాయుధాలను ప్రయోగించడం న్యాయబద్ధం చేసేందుకై ఇటలీ నిన్న నిక్కడ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో ఆసియా, ఆఫ్రికారాజ్యాల తీరానికి సవరణలు ప్రతిపాదించింది.

అణ్వస్త్ర వినియోగ నిషేధం యుద్ధాత్పూర్వపు రసాయనిక ప్రయోగ యుద్ధ నిషేధం వంటిదనే సోవియట్ రష్యా వాదన సరికాదని ఇటలీ ప్రతినిధి శ్రీ గేటానో మార్టినో వాదించారు.

అణ్వాయుధ వినియోగం సమితి ప్రణాళిక ప్రత్యేక అతిక్రమణగా ఐక్యరాజ్యసమితి ప్రకటించాలని శ్రీ లంక, ఇథియోపియా, ఘనా, లిబియా, సైబీరియా, సోమాలియా, సూడాన్, టునీసియా, ఇండోనీసియాలు సంయుక్తంగా ఒకతీర్మానం ప్రతిపాదించిన విషయం పాఠకులకు విదితమే. అణ్వస్త్ర నిషేధ ఒప్పందం చేసుకోడానికై ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయడం గురించి పశ్చిమదేశాల అభిప్రాయాలను తెలుసుకోవలసిందని సమితి ప్రధాన కార్యదర్శిని ఆ తీర్మానం అభ్యర్థించిందికూడా.

"సమితి ప్రణాళికకు విరుద్ధంగా అణ్వస్త్ర వినియోగం" కూడదని ఇటలీ సవరణలో సువిదితం చేస్తున్నవి. సమితి ప్రణాళిక ఆత్మరక్షణార్థమన్నదాన్ని ప్రసాదిస్తున్నదని ఇటలీ వాదించిందికూడా.

ఆసియా, ఆఫ్రికా తీర్మానానికి అమెరికా, బ్రిటన్లు ఆమోదంకూడా లభించ జేయడానికై ఇటలీ సవరణలు ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో సభ్యత్వంకల మరొకదేశం డెన్మార్క్‌కూడా దాదాపు అటువంటి సవరణల ప్రతిపాదనకై ప్రయత్నించినది. కాని తమకు సమ్మతం కాన్నదని, డెన్మార్క్‌కు బదులుగా ఇటలీ ముందుకువచ్చి సవరణలు ప్రతిపాదించిందని అంటున్నారు.

సైగాన్ వద్ద అమెరికా యుద్ధవిమానాలు

కమ్యూనిస్టులపై ప్రతిఘటనకు యత్నం

సైగాన్, నవంబర్ 11:

వియత్ నామ్ వైమానికదళ పాటవాన్ని పెంపొందించడానికి గాను ఇక్కడకు ఉత్తరంగా 20 మైళ్ళ దూరంలోవున్న బీన్ హోవా వైమానిక స్థావరంలో అమెరికన్ వైమానికదళ సభ్యులు అనేక వందల సంఖ్యలో వుంచబడినారని, అమెరికన్ యుద్ధవిమానాలుకూడా అనేకం అక్కడ సమీకరించబడి వున్నవని ఇక్కడి అమెరికన్ అధికారవర్గాలు నిన్న వెల్లడించినవి.

అవసర పరిస్థితులు ఏర్పడితే కమ్యూనిస్టు గెరిల్లా దళాలను ఎదుర్కొనడానికి అమెరికన్ యుద్ధవిమానాలను వినియోగిస్తారా? అన్న ప్రశ్నకు అమెరికన్ అధికార వర్గాలవారు ఎట్టి సమాధాన మివ్వడంలేదు.

కమ్యూనిస్టుల విద్రోహకర చర్యలను ఎదిరించడంలో వియత్ నామ్ ప్రభుత్వానికి అండగా నిలవ అమెరికా ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదనడానికి నిదర్శనమే బీన్‌హోవాలోని అమెరికన్ సాయుధసంపత్తి అనిమనుకు వారు తెలియ జేశారు. సాయుధబలం పూర్తి వివరాలు యింకా వెల్లడికాలేదు. దాని ప్రస్తుత కర్తవ్యం శిక్షణ గరపడమేనని వారు వక్కాణించారుకూడా.

రాజకీయాలనుంచి సౌవన్నఫౌమా విరమణ

ఖాంగ్‌కై (లావోస్), నవంబర్ 10: నవంబరు 17 వ తేదీన జార్స్ పీఠభూమి ప్రాంతంలో లావోస్ రాజకుమార త్రయసమావేశానికి హాజరుకావలసిందని తాను ఆరవసారి - చివరిసారి - పంపిన ఆహ్వానానికి మితవాదపక్ష ప్రధాని జాన్ ఓమ్ ధాకుమారుడు సమాధానమివ్వ నిరాకరించినట్లయితే ఇక తాను రాజకీయరంగంనుంచి శాశ్వతంగా విరమించగలనని కొత్త ప్రధానిగా నిర్ణయమైన తటస్థవిధాన వర్గనాయకుడు సౌవన్నఫౌమా రాకుమారుడు నిన్న నిక్కచ్చగ ప్రకటించారు.

లావోస్‌లో సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణం గురించి వివరాలు తెయారు చేసేందుకై ఈ సమావేశం ఏర్పాటు చెయ్యబడింది. రాకుమార్త్రయ సమావేశం వియన్‌తియాన్‌లోకాని, లువాంగ్ ప్రభాంగ్‌లోకాని జరగాలని జాన్ ఓమ్ వాదిస్తూ వున్నారు. ముప్పుతిరిగి మధ్యలోగడ జరిగిన ఒప్పందం నిర్వచనలో కూడా ఈ యిద్దరికీ అభిప్రాయభేదం నిర్వడినది.

శ్రీ సౌవన్నఫౌమా యిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ కొత్త ప్రభుత్వ నిర్మాణ బాధ్యతను లావోస్ రాజు తనపై వుంచారని, తన ఆహ్వానానికి జాన్ ఓమ్ ఈసారికూడా సమాధానమివ్వకపోతే తన బాధ్యతను రాజుకే తిరిగి యివ్వడం జరుగగలదని అన్నారు. ఇకే సంభవిస్తే జాన్ ఓమ్ ప్రభుత్వమే నిందార్హం కాగలదని వక్కాణించారుకూడా.

స్టాలిన్‌గ్రాడ్ పేర నగరంపేరు మార్పు

మాస్కో, నవంబర్ 11: సోవియట్ రష్యాలో వీరులకు ప్రసిద్ధిగాంచిన "స్టాలిన్‌గ్రాడ్" నగరానికి "వోల్గోగ్రాడ్" అనే కొత్త నామకరణం చేసినట్లు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వారపత్రిక "ప్రావ్దా" నేడు ప్రకటించింది.

స్టాలిన్‌గ్రాడ్ మండలం పేరునుకూడా వోల్గోగ్రాడ్ మండలంగా మార్చారు.

కార్మిక, కర్షక ప్రజల అభ్యర్థనను పరిగణించి ఈ మార్పు చేయబడింది. స్టాలిన్ స్మరణ నిర్మూలనకు ఆహుతిఅయిన మరి రెండు నగరాలు స్టాలిన్‌స్క్ (దక్షిణ సైబీరియా), స్టాలినో (యూక్రేన్).

అణ్వస్త్ర నిషేధానికు అణ్వస్త్ర వినియోగం

ఇటలీ సవరణ: ప్రణాళికకు అనుగుణమేననివాదన

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), నవంబర్ 11:

ఆత్మరక్షణార్థం అణ్వాయుధాలను ప్రయోగించడం న్యాయబద్ధం చేసేందుకై ఇటలీ నిన్న నిక్కడ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో ఆసియా, ఆఫ్రికారాజ్యాల తీరానికి సవరణలు ప్రతిపాదించింది.

అణ్వస్త్ర వినియోగ నిషేధం యుద్ధాత్పూర్వపు రసాయనిక ప్రయోగ యుద్ధ నిషేధం వంటిదనే సోవియట్ రష్యా వాదన సరికాదని ఇటలీ ప్రతినిధి శ్రీ గేటానో మార్టినో వాదించారు.

అణ్వాయుధ వినియోగం సమితి ప్రణాళిక ప్రత్యేక అతిక్రమణగా ఐక్యరాజ్యసమితి ప్రకటించాలని శ్రీ లంక, ఇథియోపియా, ఘనా, లిబియా, సైబీరియా, సోమాలియా, సూడాన్, టునీసియా, ఇండోనీసియాలు సంయుక్తంగా ఒకతీర్మానం ప్రతిపాదించిన విషయం పాఠకులకు విదితమే. అణ్వస్త్ర నిషేధ ఒప్పందం చేసుకోడానికై ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటుచెయ్యడం గురించి పశ్చిమదేశాల అభిప్రాయాలను తెలుసుకోవలసిందని సమితి ప్రధాన కార్యదర్శిని ఆ తీర్మానం అభ్యర్థించిందికూడా.

"సమితి ప్రణాళికకు విరుద్ధంగా అణ్వస్త్ర వినియోగం" కూడదని ఇటలీ సవరణలో సువిదితం చేస్తున్నవి. సమితి ప్రణాళిక ఆత్మరక్షణార్థమన్నదాన్ని ప్రసాదిస్తున్నదని ఇటలీ వాదించిందికూడా.

ఆసియా, ఆఫ్రికా తీర్మానానికి అమెరికా, బ్రిటన్లు ఆమోదంకూడా లభించ జేయడానికై ఇటలీ సవరణలు ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో సభ్యత్వంకల మరొకదేశం డెన్మార్క్‌కూడా దాదాపు అటువంటి సవరణల ప్రతిపాదనకై ప్రయత్నించినది. కాని తమకు సమ్మతం కాన్నదని, డెన్మార్క్‌కు బదులుగా ఇటలీ ముందుకువచ్చి సవరణలు ప్రతిపాదించిందని అంటున్నారు.

అంతర్జాతీయ సంఘం విజ్ఞప్తి

జెనీవా, నవంబర్ 10: లావోస్‌లో ప్రస్తుతం ఏర్పడివున్న ఉద్రిక్తత సడలక పోయినట్లయితే అక్కడ తీరిగి పెద్ద పెట్టున సంఘర్షణలు జరుగగలవని అంతర్జాతీయ యుద్ధవిరమణ సంఘం హెచ్చరించింది.

మిశ్రమ ప్రభుత్వ నిరాకరణానికి రాకుమారులు ముక్తగా వెంటనే సమావేశం కావాలని విజ్ఞప్తి చెయ్యవలసిందిగా లావోస్ మహాసభ హస్యాభులైన బ్రిటన్, రష్యాలకు విజ్ఞప్తి చేసింది కూడా.

లావోస్‌లోని అనేక ప్రాంతాలలో పోరు జరుగుతున్నట్లు అంతర్జాతీయ సంఘానికి వార్తలు అందినవి.

కాశ్మీర్‌పై మౌనం

వాషింగ్టన్, నవంబరు 10: నెహ్రూ, క్రెడీ చర్చలలో కాశ్మీర్ ప్రస్తావన రానే రాదని తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ, అయ్యూబ్‌ఖాన్ క్రెడీలో తమ చర్చలు జరిగించనున్నట్టు, కొలంబియా బ్రాడ్ కాస్టింగ్ టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ క్రెడీ అత్యుత్సాహంతోనూ వ్యక్తిగా తనకు కలిసించారన్నారు. తమ చర్చలు అత్యంత సౌహార్దాపూర్వకమైనవనీ-వక్కాణించినట్లు అంటూ ఎంతో ఆనందిస్తున్నానని ప్రధాని అన్నారు.

ముస్లిమ్‌లీగ్ వైదొలగడంవల్ల మిశ్రమప్రభుత్వం పోదు

కాంగ్రెసు, పి.ఎస్.పి లకు పూర్తి మెజారిటీ: శ్రీ శాస్త్రి వెల్లడి

కలకత్తా, నవంబరు 10:

కాంగ్రెసు ప్రజాసోషలిస్టుపార్టీలు పూర్తి మెజారిటీలో వున్నందువల్ల ముస్లిమ్‌లీగ్ వైదొలగడంతో కేరళ సంకీర్ణ ప్రభుత్వం విచ్ఛిన్నమవదని దేశ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ వెల్లడించారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి యిలా అన్నారు: 'రాష్ట్రంలో నే తన కార్యకలాపాలను పరిమితం చేసుకున్న కేరళ ముస్లిమ్‌లీగ్ వల్ల పెద్ద నష్టమేమీ లేదు. కాని ఆ సంస్థ అఖిల భారతీయస్థాయిలో విగ్రహిడటం చాలా శోచనీయమయిన విషయం. పర్యవసాన మేమిటో లీగ్ నాయకులు పూర్తిగా గ్రహించినట్లు కనపడదు. మత తత్త్వాన్ని రెచ్చగొట్టడం దేశానికి క్షేమకరం కాదనే విషయం వారు గ్రహించాలి. మత దురభిమానం కారణంవల్ల మన మింతవరకు అనుభవించినది చాలు. ఆ సంస్థ నాయకులు పరిస్థితి ఎవిధంగా పరిణమిస్తుందో పరిశీలించాలి."

'కోయా రాజీనామా చేయనవసరం లేదు'

పార్టీ తీర్మానం వర్తించదని శ్రీ శంకర్ వెల్లడి

త్రిచూరు, నవంబరు 10: మహమ్మద్ కోయా తన సభాపతి పదవికి రాజీనామా చేయడం చాలా దురదృష్టకరమయిన విషయమని, అనకోకుండా జరిగిందని కేరళ ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

సమష్టి శాసనసభాపక్షంతో సంబంధ బాంధవ్యాలు తెగతెంపులు చేసుకోవలసిందిగా కాంగ్రెసు పార్టీగాని, ప్రజాసోషలిస్టు పార్టీగాని కోరియుండలేదని, అసలు ఎవరూ కూడా అంగుకు వాంఛించరని తెలిపారు. శాసన సభాపతి ఎన్నిక సందర్భంలో పార్టీకి రాజీనామా చేసి నిలబడిన ముహమ్మద్ కోయాకు ఆపదనికి గాజీనామా చేయవలసిందని ఆదేశించిన కార్యవర్గ తీర్మానం వర్తించదని చెప్పారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ త్వరలో సమావేశమయి కేరళ పరిస్థితిని చర్చిస్తుంది.

కాంగ్రెసు ప్రజాసోషలిస్టు పార్టీల దుస్థితి

అశోకమెహతా వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 10: ముస్లిమ్‌లీగ్ వైదొలగడంలో పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో కాంగ్రెసు ప్రజాసోషలిస్టు పార్టీల స్థితి క్లిష్టతరమవుతుందని, కమ్యూనిస్టులకు తిగిన అవకాశం చిక్కుతుందని ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నేడిక్కడ తెలియజేశారు. లీగ్ తన నిర్ణయాన్ని పునర్విచారించుకోవాలని అన్నారు.

షోంబే ఆదేశం

ఎలిజబెత్ విల్లే, నవంబర్ 10: అల్బర్ట్ విల్లేలో బారాఅధికారులు, పోలీసులు, సైనికులు సర్వసంసిద్ధులై వుండాలని కటాంగా అధ్యక్షుడు శ్రీ మోస్ షోంబే నిన్న ఈ తీర్మానం చేశారు. సమితి కాన్నాన్ని ఆయన విమర్శిస్తూ అల్బర్ట్ విల్లే రక్షణకు ప్రాణాలొడ్డడానికైనా సంసిద్ధులై వుండాలని ఆయన కోరారు.

మేలురకం ఎనామెల్ మిశ్రమాలు

ప్రాంతీయ పరిశోధనా సంస్థ కృషి ఫలితం

హైదరాబాదు, నవం 4: ప్రాంతీయ పరిశోధనా సంస్థవారు దిగుమతి అయ్యే టిన్ ఆంటిమెనీ అక్సయిడ్‌లకు బదులు జింకు వాలీ టిటానియం డయాక్సయిడ్ ఆధారము మేలురకము అనేక ఎనామెల్ మిశ్రమాలను అభివృద్ధి చేశారు.

ఈ కొత్త మిశ్రమం వాడకము ద్వారా టన్నుకు రు 250 లు ఖర్చు కలిసి వస్తుందని ఈ సందర్భమున వెల్లడించిన ప్రకటన ద్వారా తెలుస్తోంది. కోరిసేటెడ్ పారాఫిన్ వుత్పత్తికి కావలసిన అనుకూల పరిస్థితులను గురించి పెట్రోలు, కెమికల్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ భోగట్టా సేకరించినట్లు ఆ ప్రకటనలో వుంది.



దొంగలుండి, అడవి మృగాలుండి మిమ్ము కాపాడుకొనండి. ఈ పిస్టల్ వన భోజనములకు, విలాస ప్రయాణములకు, నాటకములకు ఉపయోగమైనది. ఆరుమార్లు వరుసగా పేలును. బరువు లేదు మిఱుమిట్లు గొలిపే మంటలు. మిమ్ము అపాయమునుండి రక్షించును.

	నెం. 777	888
ధరలు:	రు. 8	10

50 తూటాల ఆటోమేటిక్ రివాల్వర్ నెం. 999 రు. 15

25 తూటాలు ఉచితం. అదన 100 తూటాలు రు. 5 కెడర్ కేసు రు. 6 పోస్టేజి రు. 2

JAPANESE AGENCY,
Ashwani House, Cawasji Patel St.,
Bombay-1.

భారత ప్రభుత్వము

ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

నెం 2(31)/61-ST. I (P&D) A. పీజనల్ డైరెక్టర్ (ఫుడ్) దక్షిణ మండలం, మద్రాసు, మద్రాసు హార్బరు గోడవునులో వున్న సుమారు 100 టన్నుల బరువు బియ్యం 22-11-61 ఉ॥ 11 గం॥కు, అసిస్టెంటు డైరెక్టర్ (డిపో) నెం. 2, డేమెల్లో రోడ్, మూర్, మద్రాసు ఆఫీసులో వేలం పాడేదా అమ్ముదురు.

స్టాక్సు క్యాటలాగు మరియు వేలము షరతులు వివరములు రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), 5, వెంకటనారాయణనాయుడు రోడ్, మద్రాసు-17, వారికి దరఖాస్తు చేసి ఉచితముగా పొందవచ్చును.

DA 540(29)/61

కావలెను

ప్రజారోగ్యశాఖ - ఆంధ్రప్రదేశ్

హైదరాబాదులో "నిలోఫర్ ఆరోగ్యపాఠశాల"లోను, విశాఖపట్టణంలోని "హనామహల్"లో గల హెల్తు విజిటర్ శిక్షణశాలలోను 1962 జనవరి నెలనుండి ప్రారంభింపబడు "ఇంటిగ్రేటెడ్-మిడ్ వైఫరీ-కం-హెల్తు విజిటర్ ట్రయినింగ్ కోర్సు"లో శిక్షణ పొందుటకై మహిళలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దినపత్రికలో ప్రచురింపబడిన చిరునామాదారులనుండి దరఖాస్తు ఫారములు లభించగలవు. దరఖాస్తులను 1961 డిశెంబరు 20-వ తేదీలోగా చిరునామాదారులకు చేరునట్లు పంపవలయును.

1 నూపరింటెండెంటు:—నిలోఫర్ ఆరోగ్యపాఠశాల; సైఫాబాద్, హైదరాబాద్-ఆంధ్రప్రదేశ్.

2 నూపరింటెండెంటు:—హెల్తు విజిటర్ల శిక్షణ పాఠశాల; హనామహల్ మహారాణిపేట, విశాఖపట్టణం, ఆంధ్రప్రదేశ్.

దరఖాస్తు ఫారములకొరకు 15 నయా పైసల స్టాంపులుగల 9 అంగుళముల పొడవుగల కవరును స్వంత అడ్రసు వ్రాసి పంపవలెను. ఒక్కొక్క దరఖాస్తు ఫారం కొరకు ఒక రూపాయి మనియార్డరు పంపవలయును.

ఇంటర్వ్యూలు జరుగు తేదీ:—విశాఖపట్టణం, హెల్తు విజిటర్ల శిక్షణ పాఠశాలలో 30-12-61 హైదరాబాదు, నిలోఫర్ ఆరోగ్యపాఠశాలలయందు 27-12-61 తేదీలయందు ఇంటర్వ్యూలు జరుగును.

ఇంటర్వ్యూలకు వారి స్వంత ఖర్చులపై అభ్యర్థినులు రావలయును. పెళ్లు అయిన వెంటనే స్కూలులో చేరుటకు సిద్ధము కావలయును.

శిక్షణ వివరములు

1 అవసరమైన కనీసమోగ్యత:—మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమగు పరీక్షలో ఉత్తీర్ణత. ఈ పరీక్షలయొక్క ఫలితములను నిరీక్షించువారు కూడా దరఖాస్తులు పెట్టవచ్చును.

2 వయస్సు:—18 సంవత్సరములకు తక్కువ 27 సంవత్సరములకు యెక్కువ కాకుండ నుండవలెను.

3. శిక్షణ కాలము:—2½ సంవత్సరములు.

4. శిక్షణ కాలవేతనము:—నెలకు రూ॥ 60/-లు చొప్పున ఒక్కొక్క విద్యార్థినికి స్టైపెండ్ యివ్వబడును.

5. శిక్షణ తరగతులు:—ఆంగ్లములో నిర్వహింపబడును.

6. నిబంధనలు:—శిక్షణలో చేరువారు శిక్షణకొరకై నిర్వహింపబడిన అన్నికాననములకు బద్ధులుగా నుండవలెను.

7. ఇతరములు:—ఎన్నికైన అభ్యర్థి శిక్షణలో చేరుటకు ముందు తన భర్త; లేక తండ్రి; లేక తల్లి, లేక సంరక్షుని యొద్దనుండి శిక్షణకొరకును శిక్షణాంతరము నాలుగు (4) సంవత్సరములు ప్రభుత్వ సేవచేయుటకు నిర్దేశింపబడిన అంగీకార పత్రమును సమర్పింపవలెను. శిక్షణ కాలములో ఉచిత వసతి సౌకర్యములు కల్పింపబడును. హాస్టలులో తప్పనిసరిగా యుండవలయును.

ఇంటర్వ్యూలకు పిలువబడిన అభ్యర్థినులు వారి స్వంత ఖర్చులపై ఆయా పాఠశాలలకు రావలసియుందురు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చు అభ్యర్థినులకు ప్రాధాన్య మీయబడును. భోజన ఖర్చులకుగాను హైదరాబాదు పాఠశాలయందు నెలకు రూ॥ 30/-లు చొప్పునను, విశాఖపట్టణం పాఠశాలయందు రూ॥ 35/-లు చొప్పునను అడ్వాన్సు చెల్లించుచుండవలయును.

శిక్షణాంతరం ఖాళీలుగలచోట్ల రూ॥ 90-4-110-5-150 స్కేలులో తిదితర ఆలవెన్సులతో హెల్తు విజిటర్లుగా నియమింపబడుదురు.

డాక్టరు సి. ఆర్. నాయుడు,
ప్రజారోగ్యశాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ — హైదరాబాదు.

క్రీడారంగం

డ్యూరెండ్ క్వార్టర్ ఫైనలుకు ఆంధ్ర పోలీస్ జట్టు రాక

నౌకాదళం ఫుట్‌బాల్ జట్టుపై గెలుపు

న్యూఢిల్లీ, నవంబరు 9:

ఆంధ్రప్రదేశ్ పోలీస్ (హైదరాబాద్) జట్టు నేడిక్కడ ఢిల్లీ గేట్ స్టేడియమ్‌లో భారత నౌకాదళం టీమును 3-1 గోలులతో ఓడించి డ్యూరెండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు క్వార్టర్ ఫైనల్సులో అడుగుపెట్టింది.

విరామ సమయానికి హైదరాబాద్ జట్టు 2-0 గోలులతో ఆధిక్యత వహించివున్నారు.

రెండు జట్లూ వేగానికి వేగమూ, న్యాయానికి న్యాయమూ ప్రదర్శించి పెక్కు సమయాలలో ప్రేక్షకులను తమ ప్రజ్ఞని దిగ్భ్రాంతి కలిగించారు. ఈ టూర్నమెంటులో రసవత్తరంగా సాగిన మ్యాచీలలో ఇది ఒకటి.

హైదరాబాద్ ఫారర్డ్‌లు యూసఫ్ ఖాన్, మహమ్మద్ యూసఫ్ శక్తి యుక్తి చూపి పురోగమన సారథులైనారు. వారి రుధియులు మొదటి రెండు గోలులు, ఇన్‌సైడ్ రైట్ ప్రేరావు మూడవగోలు సాధించారు.

నేడే జరిగిన మొదటి రౌండ్ మ్యాచీలో సెంట్రెగేడ్ కోచ్ ఫ్యాక్టరీ (మద్రాసు) భారత నౌకాదళం (న్యూఢిల్లీ) సమవుజ్జీ అయినవి. రెండుజట్లు చెరి ఒక గోలు చేసినవి. పోటీ మండుకొడిగా సాగింది.

బొంబాయి క్రికెట్ పోటీ "డ్రా"

స్థానికుల క్లిష్టపరిస్థితి

బొంబాయి, నవంబర్ 9: రంజీ ట్రోఫీ ఛాంపియనులైన బొంబాయి జట్టు ఎమ్. సి. సీలో (ఇంగ్లండు) మూడురోజులు క్రికెట్ పోటీ జరిపి దానిని "డ్రా" చేసేందుకు యత్నయాత్నపడ్డారు.

ఎమ్. సి. సి. రెండవ ఇన్నింగ్సులో ఒక వికెట్‌కు 125 పరుగులు చేసి "డిక్లేర్" చేసివిరాదట, మిగిలిన వ్యవధి 150 నిమిషాలలో 158 పరుగులు బొంబాయి సాధిస్తే విజయం చేబట్టి వుండేది. అది సాధించకపోగా 16 పరుగులకు ఏడు వికెట్లు పోగొట్టుకొని "డ్రా"గా పైటపడడానికి తీవ్ర కృషి చేయవలసివచ్చింది.

స్కోరు సంగ్రహ స్వరూప మిది:
ఎమ్. సి. సి: మొదటి ఇన్నింగ్స - ఏడు వికెట్లకు 286 'డిక్లేర్'.
బొంబాయి క్రికెట్ అసోసియేషన్ మొదటి ఇన్నింగ్స్-224.
ఎమ్. సి. సి. రెండవ ఇన్నింగ్స - ఒక వికెట్‌కు 125 'డిక్లేర్' (పార్థిట్ 47, స్మిత్ -44 (ఔట్ కాలేదు), మూర్తి-28 ఔట్ కాలేదు, ఎక్స్‌ట్రాలు 11).
బొంబాయి క్రికెట్ అసోసియేషన్: రెండవ ఇన్నింగ్స్-ఏడు వికెట్లకు 137. (ఎస్. జి. అధికారి 28, ఆప్రో వాలా 36, రామచంద్ 22.)

మొదటి క్రికెట్ టెస్టు

రంజనేకు ఆహ్వానం: స్కోరు సౌకర్యం

మద్రాసు, నవంబరు 10: 11 వ తేదీ శనివారంనాడు బొంబాయిలో ప్రారంభముకాగల మొదటి క్రికెట్ టెస్ట్ పోటీలో విన్నుపోటుబల్ ఉమ్రిగర్ ఆడకపోయే ప్రమాదం వున్నందున మీడియమ్‌ఫాస్టుబౌలర్ బి. రంజనేను స్టాండ్ బైగా వుండవలసిందని కోరారు.

భారత్‌లో జరిగే అన్ని క్రికెట్ టెస్ట్‌పోటీల తాజా స్కోరు టెలిఫోన్‌లో తెలుసుకోడానికి మద్రాసులో కొత్త సౌకర్యం కలిగించారు. 171 నెంబరుకు ఫోన్ చేస్తే స్కోరు తెల్పబడుతుంది.

గుంటూరులో పోలీసుల ఆటల పోటీలు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, నవంబరి 9: గుంటూరు జిల్లా పోలీసుఉద్యోగులు సిబ్బంది అధ్వర్యాన పోలీసు పెరేడ్ గ్రౌండ్సులో ఏడవవలి మహోత్సవము జరిగింది. ఈ ఉత్సవములో ఆటలపోటీలు క్విజ్ పోటీలు, బాలబాలికల పోటీలు టాటూ. నాటక వినోదకార్యక్రమం జరిగింది. జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పున్నయ్య స్వాగతవచనములు పలుకుచు పోలీసు ఉద్యోగులు సిబ్బందిలోనున్న త్రిమతస్థులలో ఐకమత్యం పెంపొందించుటకు మూడు మతముల వారికిముఖ్యమైన పండుగలదీపావళి, రంజాన్, క్రిస్టుమస్ వేడుకగా జరుపుటకు నిశ్చయించబడింది, యీ ఉత్సవములలో పాల్గొనందరు పాల్గొని పోలీసు సిబ్బందిని ప్రోత్సాహపరచాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్సవసభకు జిల్లాజడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి అధ్యక్షత వహించారు. ఎ.డి.వి. రెడ్డి సతీమణి బహుమతుల పంచిపెట్టారు.

శ్రీరెడ్డి తమ ప్రసంగంలో పోలీసు సిబ్బందికి వినోదము విశ్రాంతి ఎంతో అవసరమని ఎప్పుడు పనిచేసుకుంటూ ఆటలు పాటలులేకుండాఉంటే మనస్సు మొద్దుబారి మాంద్యము ఏర్పడుతుంనన్నారు.

తరువాత శ్రీమతి ఎ. డి. వి. రెడ్డి బహుమతులు పంచిపెట్టారు. దొంగతనము హానీకసులు దర్యాప్తు చేయుటలో సాయపడ్డ గ్రామసులకు చేతిక్రరలు బహూకరించబడినవి. క్విజ్ పోటీలో పురుషులలో నేవల్ బొబాళాకం పెసీ మేనేజరు శ్రీఖజక్ కు ప్రథమ బహుమతి, జిల్లాజడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డిగార్కి ద్వితీయ బహుమతి వచ్చాయి. స్త్రీల క్విజ్ పోటీలలో శ్రీమతి ఎ. డి. వి. రెడ్డి ప్రథమ బహుమతి సంపాదించారు.

డిప్యూటీ సూపరింటెంటు శ్రీ రెడ్డి గారు వందన సమర్పణచేశారు.

రాష్ట్ర బాడ్మింటన్ జట్టు ఎన్నిక

నూజివీడు, నవంబరు 9: ఆంధ్ర బాల్ బాడ్మింటన్ సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. బాలకృష్ణ క్రింది వివరం తెల్పుతున్నారు:

భారత బాల్ బ్యాట్ మెంటన్ సమాఖ్యవారి కోరిక మనుసరించి అంతర రాష్ట్ర పోటీలకు జరుగబోవు నెల కట్టలు లోగడ ప్రకటించినట్లు 28 నుండిగాక 27 నుండి నూజివీడులో జరుగును. పాల్గొనబోవు టీములు ఈ మార్పును గమనించవలెను.

కార్యక్రమము: 27 28 నవంబరు: అంతిత జిల్లా పోటీలు.

29 నుండి డిశెంబరు 2 వరకు: పురుషులకు, స్త్రీలకు, బాలురకు (18 సం॥ లోపు) ఓపెన్ టోర్నమెంట్సు:

బాలురు వారి వయస్సులను తెలుపు సర్టిఫికెట్లతో రావలెను.

మద్రాసు మేయరు ఎన్నికకు ఏర్పాట్లు

నవంబరు 28 న కార్పొరేషన్ సభ్యుల సమావేశం

మద్రాసు, నవంబరు 8: నగర కౌన్సిలులోని, వివిధపక్షాల నాయకులు, మేయరు శ్రీ మునిస్వామి అధ్యక్షతన సమావేశమై కొత్త మేయరును ఎన్నుకొనేందుకు నవంబర్ 28 న సభ జరపడానికి తీర్మానించారు.

ఈసారి మేయరును హరిజనులనుంచి ఎన్నుకోవలసి వున్నది. అనవాయితీ ప్రకారం కౌన్సిలులోని 11 మంది హరిజన కౌన్సిలర్లు 20 వ తేదీనాడు సాయంత్రం 5-15 గంటలకు సమావేశమై మేయరుగా ఒక సభ్యుణ్ణి నిర్ణయించుతారు.

ఒకవేళ పోటీ ఏర్పడితే, నవంబరు 28 నాడు మధ్యాహ్నం 3 గంటలకు సభజరిగి అక్కడ నూత్రప్రాయంగా మేయరును నిర్ణయిస్తారు. ఆ అభ్యర్థినే తర్వాతి 5 కౌంసిల్ సభలో లాంఛన ప్రాయంగా మేయరుగా నిర్ణయిస్తారు.

ఈసారి ఎన్నికలు చాలా కుతూహలాన్ని కలిగిస్తున్నాయి. డి. ఎమ్. కె సహయంలో అది అప్పుడే మూడు మేయరు ఎన్నికలను పొగింది. పోయిన సారి చాలా కొద్ది వారిలోనే ఆ పార్టీకి విజయం చిక్కింది.

ఈసారి వారిబలం 45 నించి 36 కి తగ్గింది బయటకు వచ్చిన వారిలో 7 గురు తిమళనాడు నేషనల్ పార్టీ అని ఒకటి స్థాపించుకున్నారు ఇద్దరు స్వతంత్రులుగా వున్నారు. వారే డి. ఎమ్. కె. యిప్పుడు బందలోను 41 ఓట్లను సంపాదించగలదు. తన పరువు ప్రతిష్ఠలకు సంబంధించిన యీ చతుర్థ మేయర్ ఎన్నికలో నెగ్గడానికి ఆపార్టీ శతవిధాల ప్రయత్నిస్తున్నది. బహుశా కాంగ్రెసు తతిమ్మా గూపులతోకలిసి పి. ఎమ్. కె. అభ్యర్థిని ఓడించే ప్రయత్నం చేయవచ్చును.

రాజంపేట జాతీయ విస్తరణ కేంద్రం

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిచే ప్రారంభోత్సవం

రాజంపేట, అక్టోబరు 31: రాజంపేట ప్రాంతీయ జాతీయ విస్తరణ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రా రెడ్డి 27 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు. ప్రారంభోత్సవ సభకు శ్రీ పి. పార్థసారథి (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు.

స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ వి. ఆర్. సత్యనారాయణ, శ్రీ కె. సుబ్బరాయులు నాయుడు శ్రీ, ఎ. వి. సుబ్బయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు మంత్రికి పూలమాలలు వేసి సన్మాన పత్రాలు సమర్పించారు.

"వెంటనే రాజంపేట తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి. అప్పులు వాయిదా వేయాలి. పేదలకు సహాయ దుకాణాల ప్రారంభించాలి. ఆహార ధాన్యాల చౌకదుకాణాలు త్వరితంగా ఏర్పాటు చేయాలి. మూలపేసీసు 8 లక్షలతో రాజంపేట మేజర్ వాటర్ స్కీమును అమలు జరుపాలి. పట్టణానికి వంటచెరకు డిపో ఏర్పాటు చేయాలి." అని సన్మాన పత్రాల్లో చేసిన విజ్ఞప్తులను సానుభూతితో పరిశీలింపజేస్తానని మంత్రి హామీ యిచ్చారు. శ్రీ పార్థసారథి యిచ్చిన విందు అనంతరం మంత్రి శ్రీరామచంద్రారెడ్డి కడపకు వెళ్లారు. (స్వ. వి.)

తెనాలి మరుగునీటి కాల్వ పథకం

అమలు చర్యలు ఆగి పోలేదని వివరణ

తెనాలి, అక్టోబరు 29: తెనాలికి భూగర్భ మురుగునీటి కాల్వపథకానికి సంబంధించిన ప్రాథమిక సర్వే లన్నిటిని తెనాలిలోని ప్రజారోగ్య ఇంజనీరింగ్ సబ్-డివిషన్ వారు తీసుకుంటున్నారు. మురుగునీటి కాల్వ పని ఆగిపోయిందని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలు సరికావు అని మునిసిపల్ చేర్మన్ శ్రీ ఎం. వెంకట్రామయ్య నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు.

"ధరాపరతుకు తక్కువపడిన రు 8 లక్షలు ఒకవారంలోపల కట్టబడుతుంది. తెనాలి రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ సత్యనారాయణరాజు నవంబరి మొదటివారంలో ఈ ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తారు.

రు 275 వేల ఖర్చుతో చెడల్పు చేసిన (తెనాలిలో) మూడు బిడీలకు అదనపు మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నవంబర్ మొదటివారంలో ప్రారంభోత్సవం జరుపుతారు అని కూడా శ్రీ వెంకట్రామయ్య ప్రకటించారు. (స్వ. వి.)

శ్రీ కాగుపల్లి శివరాంధాస్ మృతి

హోన్నూరు, నవంబరు 8: విద్యానిధి, హరికథా రత్నాకర శ్రీ కాగుపల్లి శివరామదాసు కాగుపల్లిలోని స్వగృహంలో మరణించారు. తెలుగు, కన్నడ భాషలలో ఆయన పండితులు. లెక్కలేరుగా పని చేశారు. హరికథలు చెప్పడంలో ప్రసిద్ధి చెందారు.

తంతితపాలా సౌకర్యాలు

విజయవాడలో బి. ఎస్. మూర్తి ప్రసంగం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 8: టెలిఫోన్‌ల వినియోగంలో ప్రపంచంలోని దేశాలలో మనదేశం ఎంతో వెనుకబడి ఉన్నదనీ, మనదేశంలో మనరాష్ట్రం చాలా వెనుకగా ఉన్నదనీ నిన్న సాయంకాలం స్థానికరోటరీక్లబ్ సమావేశంలో మాట్లాడుతూ విజయవాడ డివిజనల్ ఇంజనీరు శ్రీ బి. ఎస్. మూర్తి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాలలో టెలిఫోన్‌లను అధికంగా వినియోగిస్తున్నారనీ, 1960 ఆఖరుకు రాష్ట్రంలోగల 18వేల టెలిఫోన్‌లలోను రాజధాని నగరంలో నాలుగువేలు, పై రెండు జిల్లాలలోను 3500 ఉన్నాయనీ ఆయన తెలిపారు. విజయవాడపట్టణంలో 1500ఉన్నాయి.

పబ్లిక్టితం ప్రణాళికలు ప్రారంభించక మనదేశంలో సగటున 10 వేల మంది జనాభాకు ఐదు టెలిఫోన్‌లు ఉంటేవనీ, నేడు మనరాష్ట్రంలోని పరిస్థితి యీ నిష్పత్తిలోనే ఉన్నదని చెప్పారు. 1950 లో మనదేశంలో 129 వేల టెలిఫోన్‌లున్నాయనీ, నేడు యీ సంఖ్య 8½ లక్షలనీ, తృతీయ ప్రణాళికలో మరో 2½ లక్షలకు అవకాశంకలదనీ వెల్లడించారు.

ప్రపంచపరిస్థితిని వివరిస్తూ, 1950 లో అమెరికాలో 4 కోట్లు టెలిఫోన్‌లు (ప్రతి 100మందికి27ఫోన్‌లు)స్వీడన్‌లో 16 లక్షలు (28%), స్విట్జర్లాండ్‌లో 18½ లక్షలు (18%), ఫ్రాన్సులో 6%, జపాన్ లో 27%, డెన్మార్కులో 7 లక్షలు (16%) ఉన్నాయన్నారు.

మనదేశంలోని టెలిఫోన్‌లలో కలకత్తా బొంబాయి, ఢిల్లీ మద్రాసులలో కలిపి లక్షకుపైగా ఫోన్‌లు ఉన్నాయనీ, ఇతరపట్టణ గ్రామీణ ప్రాంతాలలో యింకా ఎంతో అభివృద్ధి జరగవలసి ఉన్నదనీ శ్రీ మూర్తి చెప్పారు.

సమావేశానికి రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ చింతా సర్వారావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ డి. వి. కృష్ణమూర్తి గతమాసపు నివేదికను సమర్పిస్తూ యీ నెల 14 న జరిగే బాలల దినోత్సవానికి బిరాళాలు పురపాలక ప్రత్యేకోద్యోగి, కృష్ణాజిల్లా కలెక్టరుతోరారనీ ప్రత్యేకోద్యోగికి రు 51 బిరాళం పంపుతున్నామనీ తెలిపారు.

నేడు క్రీయుతులు బి. ఎస్. మూర్తి, టి. ఎం. నరసింహన్, ఎస్. వి. కృష్ణన్ క్లబ్‌లో సభ్యులుగా చేరారు.

శ్రీ ఎం. సత్యనారాయణ వందన సమర్పణచేశారు.

తంతితపాలా ఉద్యోగుల సాంస్కృతిక పోటీలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, నవంబరు 8: అఖిల భారత తంతితపాలాశాఖ ఉద్యోగుల సాంస్కృతిక పోటీలలో యీ జిల్లాకు గల అగ్రస్థానాన్ని నిలబెట్టవలసినదని కృష్ణాజిల్లా తంతితపాలా శాఖోద్యోగుల సాంస్కృతికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ టెలిగ్రాఫ్స్ డివిజనల్ ఇంజనీరు శ్రీ బి. ఎస్. మూర్తి విజ్ఞప్తి చేశారు.

నిన్న సాయంకాలం యీ ఉత్సవాలను శ్రీ ఎస్. వి. శేషయ్య ప్రారంభించారు.

ఉద్యోగులకు విశ్రాంతి వినోదాలు ఇచ్చేందుకే ప్రభుత్వం యీ ఉత్సవాలను నిర్వహిస్తోందనీ, జిల్లా నాటక పోటీలలో నెగ్గినవారిని ప్రాంతీయ పోటీలకు అక్కడ నెగ్గినవారిని అఖిల భారత పోటీలకు పంపుతారనీ శ్రీ మూర్తి అన్నారు.

టెలిగ్రాఫ్స్ సబ్‌డివిజనల్ ఆఫీసరు శ్రీ వై. యజ్ఞనారాయణశర్మ అభివందనలు తెలిపారు.

అనంతరం ఆర్. ఎం. ఎస్. ఉద్యోగులు "వెంకన్న కొపురం", పట్టణ టెలిఫోన్ ఉద్యోగులు "బజంత్రీలు", డి. ఇ. టి. ఎస్. వారు 'వెంకన్న కొపురం' నాటికలు ప్రదర్శించారు.

శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 7: అఖిల భారత తంతి-తపాలా ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు యీ నెల 11 వ తేదీన యిక్కడినుండి ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నారు. సమాఖ్యను ప్రభుత్వం గుర్తించినందున శ్రీ ఆంజనేయులు యూనియన్ కార్యకలాపాలకు తమ పూర్తి కాలాన్ని వినియోగించేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఇందువల్ల ఈ 11 నుండి శ్రీ ఆంజనేయులు సమాఖ్య కార్యకలాపాలను నిర్వహిస్తారు. ప్రస్తుతం ఈయన పట్టణంలోని బకింగ్ హామ్ పేట తపాలాఫీసులో టెలిగ్రాఫ్ మాస్టర్ గా ఉన్నారు. (స్వ.వి)

ఊను పాక్ పర్యటన వాయిదా

లాహోర్, నవంబరు 6: బర్మా ప్రధాని ఊను 'తిప్పనిసరి కారణాల మూలంగా' పాకిస్తాన్ పర్యటన వాయిదా వేసుకున్నారు. ఊను పర్యటన లేపు ప్రారంభం కావలసిఉంది.

కొణికి గ్రామానికి పోలీసు దళం

ఉభయపక్షాల నుంచి ఖర్చులు వసూలు ఏర్పాటు

ఏలూరు, నవంబరు 8: ఇచ్చటికి 12 మైళ్ళ దూరంలోవున్న కొణికి గ్రామంలో శాంతి భద్రతలు కాపాడే నిమిత్తం ప్యూనిటివ్ పోలీసుదళం ఏర్పాటు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ప్రకటించారు. వీరు ఆరు నెలలు వుంటారు.

ఆ ప్రకటనలో ఈక్రింది విషయాలు ఉదహరింపబడ్డాయి. ప. గో. జిల్లా ఏలూరు తాలూకా కొణికి గ్రామంలో కొంతకాలంగా అశాంతి పరిస్థితులు ఏర్పడిఉన్నందునా, అక్కడి శాంతి భద్రతలు కాపాడే నిమిత్తం అదనపు పోలీసు దళాన్ని నియమించవలసిన అవశ్యకత ఉన్నందునా పోలీసుచట్టం 15 వ నిబంధనక్రింద ఆగ్రామంలో నవంబరు 15 వ తేదీనుండీ 6 నెలలు అదనపు పోలీసుదళం ఏర్పాటు చేయవలసిందిగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు ప్రకటిస్తున్నారు. ఈ దళంలో ఒక సబ్ ఇన్స్పెక్టర్ ఒక హెడ్ కాన్స్టేబిల్ 10 మంది పోలీసులు వుంటారు. ఈ దళాన్ని ఆగ్రామంలో వుంచినందుకు అయ్యేఖర్చు యాభయితూ ఆ గ్రామస్థులే భరించాలి. ఎవరెంత భరించాలో జిల్లా మేజస్ట్రేటు నిర్ణయిస్తారు.

ఈ విధంగా అయ్యేఖర్చు ఆగ్రామంలోని రెండుకక్షుల తెలుపు వ్యక్తులు భరిస్తారు. ఒక్కొక్కకక్షకు 118 మంది చొప్పున వున్న పేరిపేర్లుఅన్నీ గవర్నరు ప్రకటనలో పేర్కొనబడ్డాయి. ఈ కక్షదార్లే ఖర్చులంతా భరించాలి. మిగతా గ్రామస్థులకు దీనితో సంబంధంఉండదు.

కొణికి గ్రామంలో చాలాకాలం నుండీ రెండు పార్టీలున్నాయి. కాని, రెండు సంవత్సరాల క్రిందట పెదపాడు పంచాయతీసమితి అధ్యక్షునిని ఎన్నికతో ఈ పార్టీ కలహాలు మరింతగా రెచ్చిపోయాయి. అనేక పర్యాయాలు, గ్రామంలోనూ యితర ప్రదేశాలలోనూ ఈ కక్షలవలన తీవ్రమైన దెబ్బలాటలు, హత్యలూకూడా జరిగాయి. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడే నిమిత్తం శాంతి కాలంనుండీ అక్కడ ఒక పోలీసు దళాన్ని ప్రభుత్వంవుంచింది. గ్రామంలో దాదాపు వయోజనులందరిపైనా జామీను నిబంధనలక్రింద చర్యలు వేటికున్నారు. నేరాలలో పాల్గొన్న హరిపై కేసులుమోపారు. కానీ శాంతి భద్రతలు అదుపులోకి రానందువలన ప్రభుత్వం ఈ చర్యతీసుకొన్నది.

ఎన్నికలముందు మంత్రి వర్గాలు రద్దుకావాలంటు

హైదరాబాదు, నవంబరు 8: సాధారణ ఎన్నికలకు పోలింగ్ జరిగే కాలములో రాష్ట్ర మంత్రివర్గాలను రద్దు చేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ మెదకుజిల్లా ప్రజాపార్టీ సోమవారంనాడు మెదక్‌లో సమావేశమై తీర్మానించింది.

తిరుపతి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

ఆదివారం, నవంబరు 12:

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమవివరణ 7-15 సంగీతశిక్షణ 7-30 'అమరవాణి' సంస్కృతకార్యక్రమము 7-45 సుబ్బదసంగీత 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మ్యూర్ట్యూన్స్ 8 35 సుబ్బదసంగీతము 8-45 పిల్లలకు పాటలు 9.00 'బచ్చోంకలియే' 9-30 హిందూస్థానీ సంగీతం (ఢిల్లీనుండి రిలే)

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవళి: స్త్రీలకార్యక్రమము 1-45 విరామ సంగీతం 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 2-10 ఉ. వా. 2-20 బాలవినోదం 3-00 దక్షిణాంధ్ర యాగము నాటిక 8-10 క్రీడాసమీక్ష 4-05 క్రికెట్ సమీక్ష.

సా॥ 6-00 సానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 'నగరవాణి' 7-15 కన్నడశ్రోతలకు: చిత్రసంగీత్ 7-30 మీరాబాయ్ నాటిక (హిందీ) 7-55 విరామసంగీతం 8-00 హైదరాబాద్ బి పరే 8-30 రేడియో వార్తాచిత్రం 8-50 బి పరే 9-15 ఉ. వా. 9-20 హిందూస్థానీ సంగీతకచేరీ (మద్రాసునుండి రిలే) 11-00 వాతావరణ సూచన.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ పరె 8-00 ఎపరె 8-30 తిరుచ్చి స్వామి వాణి (బెంగుళూరునుండి రిలే) 9-30 ఎపరె 10-40 క్రికెట్ సమీక్ష.

మ॥ 12-30 ఎపరె 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 ఎపరె. 4-05 ఎపరె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎపరె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సెమ్మంగుడి ఆర్. శ్రీనివాసఅయ్యంగార్ (తిరుచ్చినుండి రిలే) 8-00 ఎపరె 9-15 సంగీత సాహిత్య సామరస్య ప్రసంగ. 9-30 కర్ణాటక సంగీత కచేరీ (ఢిల్లీనుండిరిలే) 11-00 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

అణ్వాస్త్ర పరీక్షా నిషేధ సంధికి అమెరికా సిద్ధం

ఆసియా, ఆఫ్రికా తీర్మానంపై డీన్ వ్యాఖ్య: 7 రాజ్యాల తీర్మానానికి బ్రిటన్ వ్యతిరేకత

వ్యవహారాల్యసమితి (న్యూయార్క్), నవంబరు 10:

అణ్వాయుధ పాటవ పరీక్షలను ఆఫ్రికాలోనే కాక, ప్రపంచంలో మరెక్కడా మరెప్పుడూ జరగకుండా ఒడంబడిక చేసుకొనేందుకు తన ప్రభుత్వం సిద్ధంగావున్నదని అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ నిన్నటికి ఐక్యరాజ్యసమితి ప్రధాన రాజకీయసంఘ సమావేశంలో సుదీర్ఘంగా చేశారు.

ఆసియా ఆఫ్రికా రాజ్యాల తీర్మానం ముసాయిదాపై తన్నలో ఆయన పాల్గొంటూ దానిపైమటుకు ఎట్టి వ్యాఖ్య చెయ్యలేదు.

ఆఫ్రికాతీర్మానంపై పరాగ్వేతో వోటు తీసుకోదగునని ఆయన చెప్పారు.

బ్రిటన్ వ్యతిరేకత

బ్రిటన్ ప్రతినిధి సర్ మైకేల్ రిట్ ఇంతకుముందు మాట్లాడుతూ అణ్వాయుధాల వినియోగం సమితి లక్ష్యాలకు, ఆశయాలకు విరుద్ధమని, సమితి ప్రణాళికకు పూర్తిగా భిన్నమని సమితి సర్వప్రతినిధిసభ ప్రకటించేందుకు ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు చేస్తున్న ప్రయత్నాన్ని బ్రిటన్ వ్యతిరేకిస్తున్నదన్నారు.

శ్రీలంక, ఇథియోపియా, ఘనా, లిబియా, సైబీరియా, సోమాలియా, సూడాన్, టునీషియా, ఇండోనేషియాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానం ముసాయిదాకు వ్యతిరేకంగా వోటు చేస్తానని కూడా ఆయన స్పష్టం చేశారు.

అణ్వస్త్రయుద్ధ నివారణకంటే ఆన్నిరకాల యుద్ధాల నివారణ సమితి ప్రధానలక్ష్యం కాదనునని, యుద్ధప్రమాదం ఉన్నంతకాలము అణ్వస్త్ర వినియోగ ప్రమాదమూ వుండనే వుంటుందని ఆయన చెప్పారు.

తొమ్మిది రాజ్యాల తీర్మానం ఎట్టి తిరిఖీలు లేని అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి లంగడ లెచ్చిన తీర్మానాల వలకే నని విమర్శించారు కూడా.

ఆఫ్రికాను అణ్వస్త్రరహిత తటస్థ మండలంగా సమితి ప్రకటించాలనే ఆఫ్రికారాజ్యాల తీర్మానంపై సర్ మైకేల్ రిట్ అభిప్రాయాలను ఖండితంగా వెలిబుచ్చలేదు. అణ్వస్త్ర యుద్ధ ప్రమాదానికి దూరంగా వుండాలనే ఆఫ్రికారాజ్యాల కోరికను తాను అర్థం చేసుకొన్నానన్నారు. స్వతంత్రరాజ్యాలపై తన విధానాన్ని బలవంతంగా రుద్దడానికి బ్రిటన్ ప్రయత్నించబోదని ఆయన హామీ యిచ్చారు.

ఆఫ్రికారాజ్యాల తీర్మానాన్ని వ్యతిరేకిస్తానని సర్ మైకేల్ రిట్ స్పష్టంగా చెప్పలేదు.

బ్రిటన్ వైఖరి ఖండన

యుగోస్లావియా ప్రతినిధి శ్రీ మిసోపరిపికోవ్ మాట్లాడుతూ ఆఫ్రికా ప్రజలు అణ్వస్త్రాలను తయారు చెయ్యనూలేదని, ఉపయోగించనూ లేదని అన్నారు. ఆఫ్రికా తీర్మానానికి అనుకూలమైన మరొక వాదన ఆ తీర్మానాన్ని ఆఫ్రికాలో అమలుపరచడం సులభతరమై వుండడమన్నారు.

ఐరోపాలోను, ఇతరప్రాంతాలలోను అణ్వస్త్రరహిత మండలాలను ఏర్పాటుచేయడం శాంతికి దోహదకారి అని యుగోస్లావియా భావిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కారణంగానే ఆఫ్రికా, ఆసియా-ఆఫ్రికా తీర్మానాలు రెండింటినీ తాము బలపరచగలమన్నారు.

రుమేనియా ప్రతినిధి శ్రీ ఎడ్వర్డ్ మెజిక్ పెస్కు మాట్లాడుతూ అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత తగ్గేందుకు దోహదమిచ్చే ఏర్పాట్లను బ్రిటిష్ ప్రతినిధి సర్ మైకేల్ వ్యతిరేకిస్తున్నారన్నారు.

చెకోస్లావాకియా ప్రతినిధి శ్రీ కౌరెల్ బర్కా కూడా బ్రిటిష్ వైఖరిని విమర్శించారు.



మదానులో విదేశీ తారలకు ఫిలిం ఛాంబర్ చేసిన సన్మానంలో శ్రీనాగిరెడ్డి గ్రీస్, వీట్నాం, హాంకాంగ్ నటీనటులను వెండిపళ్లెరములతో బహూకరించారు.

పశ్చిమ గోదావరిలో ఎన్నికల పోటీలు

కొన్నిచోట్ల స్వతంత్రపార్టీకి కమ్యూనిస్టుల సమర్థన

(స్వకీయ విలేఖరి)

తాడేపల్లిగూడెం, నవంబరు 8:— పశ్చిమ గోదావరిజిల్లా స్వతంత్రపార్టీ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ కొమ్మారెడ్డి బాపయ్య అధ్యక్షతన జరిగింది. రానున్న జనరల్ ఎన్నికలకు జిల్లాలో అయిదు శాసనసభ స్థానాలకు యీ దిగువ వారిని పార్టీ అభ్యర్థులుగా రాష్ట్రసంఘానికి సిఫార్సు చేస్తూ తీర్మానించారు

తాడేపల్లిగూడెం: కల్లి రాజారావు, భీమవరం సుంకర వీరాస్వామి, నర్సాపురం పోలిశెట్టి వెంకటసుబ్బారావు, పోలవరం: ప్రతివాది భయంకరాచార్యులు, ఆచంట: (రిజర్వుడ్) మతే పరసింహమూర్తి. మిగతా పదకొండు శాసనసభ స్థానాలకు, రెండు లోక్ సభ స్థానాలకు పార్టీ అభ్యర్థులను ఈ మూసాంతిలో నిర్ణయిస్తారని తెలుస్తోంది, అయితే చెందులూరులో శ్రీ కొమ్మారెడ్డి బాపయ్య (జిల్లా పార్టీ అధ్యక్షులు), తణుకులో దేవకొండ శివసుబ్రహ్మణ్యశాస్త్రి, కొవ్వూరులో గాజుల వీరాజు పార్టీ అభ్యర్థులుగా పోటీ చేయవచ్చునని తెలుస్తోంది. పెంటపాడు నియోజకవర్గంలో తాడేపల్లిగూడెం పురపాలక సంఘాధ్యక్షులు చాకర్లు కోడే వెంకట్రావును పార్టీ అభ్యర్థిగా పోటీ చేయవలసిందని జిల్లా సంఘం కోరుతున్నట్లు తెలుస్తున్నది. వారు యింకా ఒక నిర్ణయానికి రాలేదట కిక్కడ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తలబాటి వరప్రసాదమూర్తి రాజు మీద పోటీకి ఒక్క డాక్టరు సమర్థుడని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ వుండదు. స్వతంత్ర అభ్యర్థిని బలపర్చుతారట.

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ అల్లూరి కృష్ణారావును (తాడేపల్లిగూడెం పంచాయతీ సమితి అధ్యక్షులు) నిర్ణయించారు

ఈ నియోజకవర్గంలోనే స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ గాడా రఘునాయకులు (గోపాలపురం పంచాయతీ సమితి అధ్యక్షులు) పోటీ చేస్తారని కూడా తెలుస్తోంది. ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ వుండదు. శ్రీ గాడా రఘునాయకులను బలపర్చవచ్చునని రూఢిగా తెలుస్తోంది.

ఆంధ్రనుంచి కాంగ్రెసు అభ్యర్థులు

28, 29 తేదీలలో కేంద్ర ఎన్నికలసంఘం పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10: అఖిల భారతకాంగ్రెసు కేంద్రఎన్నికలసంఘం నవంబరు 28, 29 తేదీలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను, లోక్ సభకు ఆంధ్రప్రదేశ్ నుండి సిఫార్సు చేయబడిన అభ్యర్థులపేర్లను పరిశీలిస్తుంది. ఆనాటికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ చేరతారు.

నిన్న ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం శ్రీ పళ్ళంరాజుగారి బసలో సమావేశమైంది. లోక్ సభలో ఇంకా పదకొండు స్థానాలకు అభ్యర్థులను గూర్చిన చర్చ జరిపినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారాన్ని పరిశీలించడానికి ఎన్నికలసంఘం మళ్ళీ 17 వ తేదీన సమావేశమవుతుంది.

ఇంతవరకు శాసనసభకు, లోక్ సభకు రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల సంఘం చేసిన సిఫార్సుల జాబితా కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు. అయితే దాదాపు 1200 మంది జీవిత చరిత్రల పారాంశి నివేదికలు రెండు మూడు రోజుల్లో పూర్తిచేసి ప్రత్యేక వార్తాహరునిద్వారా ఢిల్లీకి పంపిస్తున్నారు. ఎలుండే అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు తెలంగాణా జిల్లాల్లో కాంగ్రెసు ప్రచారం చేయడానికి బయలుదేరుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్షులతో సంప్రదింపులు అయ్యాక పది లోక్ సభ స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం నవంబరు 17 న జరుగుతుంది.

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

మద్రాసు, నవంబరు 10: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

సాగి విశ్వనాథరాజు (దుర్గా నిర్మాణంపేటి, చంద్రవంక వయా మాచర్ల, గుంటూరుజిల్లా)	100-00
వేమన సూర్యనారాయణ బ్రాస్ వర్క్స్, జాంపేట, రాజమండ్రి	16-00
గుండు సరస్వతమ్మ, కూరుమూరు	10-00
కొలిచిన జగదీశ్వరమ్మ ,,	1-00
ఎం. భాస్కరరావు, నిజామాబాదు	5-00
ఎం. పార్వతి ,,	5-00
జ్ఞానాంబ, నారాయణ గూడా, హైదరాబాదు	5-00
తాతగారు కీ. శే. చినమల్లయ్య జ్ఞాపకార్థం, గుండా కనకమల్లయ్య పంపినది జంగ మహేశ్వరపురం	5-00
ఎం. సీతారామయ్య, జైలర్, కరీంనగర్	5-00
బి. వరలక్ష్మీదేవి, పయనీర్ కెమికల్ వర్క్స్, నాయుడుపేట	5-00
ఎన్. సుబ్బారావు, లాంచి కేకింగ్ ఇనస్పెక్టర్ టుటికొరిన్	5-00
సి. సుబ్బరత్నం బ్రాడీపేట గుంటూరు	4-00
యు. వరసింగ్ చక్రధరపూర్	1-00
టి. అప్పన్న చక్రధరపూర్	1-00
స్కౌట్ ట్రూపు, పరిషద్ మిడిల్ స్కూలు పేరవల్లి	1-50
మేడపాటి బుచ్చిరామయ్య టీచరు, పాయకరావుపేట	1-16
జి. పటాభిరామయ్య అయ్యంకి కృష్ణాజిల్లా	1-14
కేవళ్ళి కొండలరావు జంపెడ్ పూర్	1-01
జి. వి. రమణమూర్తి సర్వీస్ ఇంజనీరు బొంబాయి, బి. కృష్ణశాస్త్రి విజయవాడ, గొట్టపు స్వామినాయుడు మార్కండపుట్టి శ్రీ కొమరశంజిల్లా జె. వి. రామదాసు మండవారిపేట, దొండవారిపేట, సి. వి. సత్యనారాయణ బి. వి. ఎస్. సి, ఎ ఐ. సి. హాస్టల్ తిరుపతి, ఏ. గోపీనాథ్ లైబ్రేరియన్ రాయదుర్గం, కోరుపోలు చినతిరపాలయ్య మాచపేట కొవూరి సత్యనారాయణ గొల్లపూడి వయా వరం (తలా రు 10-00.)	
నేడు మనియార్డర్ల ద్వారా అందిన మొత్తం (వివరాలు రేపు ప్రకటించబడును.)	110-65
నేటి మొత్తం	291-46
పాత మొత్తం	71,931-20
వెరశి	72,222-66

నిన్నటి విరాళాల వివరాలు

నిన్న 9 వ తేదీ మనియార్డర్ల ద్వారా అందిన 185-24 లకు వివరాలు:

బెల్లపాలెం రామమ్మ కొత్త పాలెం బి. ఓ, వయా ఎస్. హెచ్. పేట నెల్లూరు	116-20
కళ్లే బాలకృష్ణదాసు భాగవతారు (హరికథకులు) విజయవాడ	5-00
పి. వి. కె. మహాలయ్యార్, శ్రీ మహాదేవ్ హీరమండలం పి. ఒ.	5-00
బి. రాధాకృష్ణమూర్తి హైదరాబాదు	5-00
హైకోర్టు హయ్యర్ సెకండరీస్కూలు 6 వ క్లాసు బాలబాలికలు, క్లాసుటీచరు తెలుగుపండిత సత్యనారాయణ పాలకొల్లు	4-50
కె. శ్రీరామమూర్తి రూమ్ నెం. 13 ఛేంబర్ గెస్టుహౌస్, ఛేంబర్ బొంబాయి	2-00
టింతా సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఏనాం	1-00
ఎ. గిరిజాశంకర్ పేరాల	1-00
డిస్ట్రిక్ట్ ఇంజనీర్స్ ఆఫీసు సిబ్బంది ఆగ్నేయగోదావరి, టిటిలాగర్.	
వి. కృష్ణారావు, ఆర్. శ్రీరామమూర్తి, పి. వి. రత్నం, యు. పి. ఖాన్ ఎం. వి. రమణారావు, బి, రామచంద్రారావు, ఎన్. చిట్టిబాబు, ఎస్. రామమూర్తి, ఎస్, జుబ్రహ్మణ్, సి. వి. నారాయణ, కనలేందు ముఖర్జీ, ఎం. ఎస్. ఆర్. శర్మ, వి. వి. కృష్ణారావు, ఎస్. విశ్వనాథం, వి. వి. గజపతిరావు, ఎల్. వి. స్వామి, ఎం. బాలభాస్కరరావు, ఎస్. సాంబశివరావు, జి. ఎన్. మూర్తి, ఎం. ఎన్. రావు, ఎన్. సత్యనారాయణ, ఎస్. ఎస్. రామచంద్రరావు, ఎం. వెంకటరావు, వి. ఎస్. రావు, సుందర్, కె. వి. ఎ. ఎల్. రావు, కె. బాపిరాజు, బి. కె. వాని, జె. నరసింహమూర్తి, బి. పర్కార్, హెచ్. ఎం. రాయమోగ్రాంగి, పుపాక సాంబశివరావు రెలారు 1-00	
బి. ఎస్. నారాయణ	2-00
ఎస్. వి. సూర్యనారాయణ	3-00
ఎల్. వి. ఎస్. మూర్తి	2-00
పి. ఎస్. ప్రకాశరావు	2-00
ఎస్. సుబ్బరావు	1-01
టి. పుణుపాల్ రావు	1-02
ఆర్. వెంకటేశ్వరరావు	1-01
జె. సూర్యనారాయణ	1-50

నదీజలాల వివాదంలో గుల్జారీ పక్షపాత వైఖరి

శ్రీ వావిలాల విమర్శ: నాగార్జునసాగర్ రెండవదశ ప్రారంభించాలని సలహా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 9: కృష్ణా గోదావరి నదీజలాల వివాదంలో పాక్షిక వైఖరిని అవలంబించినట్లుగా కేంద్రప్రభుత్వానికి అందజేసిన ఆరోపణలలో కృతీకరించినందుకు తాము శ్రీ గుల్జారీని అభినందిస్తున్నామని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడొక ప్రకటనలో తెలియచేశారు.

తమ ప్రకటనలో శ్రీ వావిలాల ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్రప్రదేశ్ లో రాయలసీమ, పాలంపాడు, నాగార్జునసాగర్ వంటి చెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని తిలకించి శ్రీ గుల్జారీ ప్రసన్నులయినారు. ఆ ప్రాంతాలన్నీ మహారాష్ట్ర, మైసూరు ప్రాంతాలతో పాల్చిచూస్తే నిత్యమూ పంటలతో కళకళలాడుతూ వుంటవని శ్రీ గుల్జారీ అన్నారు. ఈ ప్రాంతాలలో చాలినంత వర్షాలు పడనని తెలుపు పరిస్థితులు ఎప్పుడూవుంటూనుని పూర్వం నుంచీ అనుభవంలోవున్న విషయమే. కాని గుల్జారీతోపాటు వర్షాలుకూడా అప్రాంతాలకు వచ్చాయి. ఆంధ్రలో బాగా అభివృద్ధిచెందిన ప్రాంతాలని చెప్పడం చారిత్రకసత్యం కానేరదు.

1951 ఒప్పందం పవిత్రతను కాపాడుతుందో లేదో ముందు కేంద్రప్రభుత్వం స్పష్టంగా తెలియజేయాలి. పాలంపాడు, శ్రీశైలం ప్రాజక్టులను ఆమోదించడానికి గుల్జారీ సంఘం నిబేధికకొరకు పేచియున్నామని కేంద్రమంత్రి వొకరు తెలిపారు. ఈ ప్రాజక్టులను మంజూరు చేయదలచుకుంటే ప్రణాళికాసంఘంగాని, కేంద్రప్రభుత్వంగాని చేయవచ్చునని శ్రీ గుల్జారీ వెల్లడిచేశారు. విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ వసతులకు సుమారు 128 టి. ఎమ్. సి వరకు వినియోగించుకోవచ్చునని చెప్పి, శ్రీ గుల్జారీ తమ పత్రికాప్రకటనను ప్రదర్శించినట్లు వార్తలున్నాయి. కాని మహారాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు అందరికీ తెలియనివి కావు.

1951 ఒడంబడికను మార్చడానికి చేసే ప్రయత్నాన్ని తాము సహించేదిలేదని శ్రీ అల్లూరి ప్రకటించినందుకు వారిని అభినందిస్తున్నాను. అటువంటి ప్రయత్నాన్ని ప్రతిఘటించే సమయమిదేనని నాభావం. గుల్జారీ సంఘం ఆంధ్రులకు చేస్తున్న అన్యాయాన్ని ఆంధ్రపార్లమెంటు సభ్యులు కేంద్రానికి నివేదించాలి.

మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి విరుద్ధంగా కోయనా ప్రాజక్టు విస్తరణకు పూనుకుంటుంటే కేంద్రప్రభుత్వం కిమ్మనకుండా అందుకు దోహదమిస్తోంది. నాగార్జున సాగర్ రెండవ దశనుకూడా ప్రారంభించి, పడికాలువకు పూర్తి నీరు ప్రవహింపచేస్తు చేయడానికి పంటనే చర్యలు తీసుకొనవలసి వుంటుంది."

టాంగనీకాపై సమితి ధర్మకర్తృత్వం

డిశంబర్ 9 న రద్దుచేయడానికి సర్వప్రతినిధిసభ ఆమోదం

సమితికార్యాలయం (న్యూయార్క్), నవం 7: బ్రిటిషువారి ఆధీనంలోని టాంగనీకా వైపులో స్వతంత్ర ప్రభుత్వము అక్కడి అమల్లోవున్న, సమితి ధర్మకర్తృత్వాన్ని తొలగించటానికి సర్వప్రతినిధిసభ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా అంగీకరించింది.

డిశంబరు 9 వ టాంగనీకా స్వతంత్రం కావటంతో సమితి బ్రిటనుల మధ్య జరిగిన ఒప్పందం రద్దుఅవుతుందన్న ధర్మకర్తృత్వసంఘ సిఫార్సును సభ లాంఛనంగా ఆమోదించింది.

పంజాబీ సమస్య విచారణ సంఘ సభ్యులను మార్చాలి

అకాలీకార్యవర్గ తీర్మానం: విచారణీయాంశాల్లో పంజాబీసుబాచేరిస్తేకాని సహకరించమనితారాసింగ్

అమృత్ సర్, నవంబర్ 10: పంజాబీ సమస్య దర్యాప్తు సంఘంలో ప్రభుత్వం నియమించిన వ్యక్తులు ప్రభుత్వం గతంలో మధ్యవర్తులకుగానీ మాస్టర్ తారాసింగ్‌కుగానీ సూచించిన వ్యక్తులు కారని ఆరోపిస్తూ అకాలీదళ కార్యవర్గం నిన్న తీరానించింది.

పంజాబీ భాషమాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వక పోవటమే వారి ఎడల విచక్షణ చూపటం అనే ప్రధానాంశంపైనే మాస్టర్ తారాసింగ్ ఉపవాస దీక్షకు పూనుకున్నారనీ, ఈ అసలు విషయాన్ని ప్రభుత్వం దర్యాప్తు సంఘ విచారణీయాంశాలలో చేర్చలేదనీ, విచారణీయాంశాలను ప్రభుత్వం స్పష్టంగా చేర్చకపోవటం శోచనీయమనీ అకాలీ కార్యవర్గం తీర్మానించింది.

అకాలీదళం దర్యాప్తు సంఘంతో సహకరించేందుకు వీలుగా సంఘంలోని సభ్యులను మార్చి ఉభయ పక్షాలకూ పరస్పర మోద యోగ్యులుగాఉండే సభ్యులను నియమించాలనీ, అసలు సమస్యయిన పంజాబీసుబాను కూడ చర్చనీయాంశాలలో చేర్చాలనీ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ అకాలీ కార్యవర్గం తీర్మానించింది.

నేటి కార్యవర్గ సమావేశం చాల ఉద్రిక్త వాతావరణంలో జరిగింది. శ్రీ హర్ చరణ్ సింగ్ నాయకత్వానగల తీవ్రవాదులు శ్రీ తారాసింగ్ లక్ష్యాన్ని, సిక్కుల ఉన్నతి మతపరిష్కరముందు చేసిన శిపథాన్ని సాధించకుండా దీక్షవిరమించినందుకు అతివాదులు తీవ్రంగా నిందించారు. సిక్కులకు శ్రీ తారాసింగ్ నాయకత్వంలో నమ్మకంపోయిందని వారు అన్నారు.

అకాలీదళం రానున్న ఎన్నికలలో పంజాబ్‌లోని అన్ని పంజాబీ ప్రాంతాలలోను పోటీచేయాలని నిశ్చయించిందనిఒక అకాలీప్రముఖుడుఅన్నాడు. ఎన్నికలబోర్డు స్థాపించే అధికారం శ్రీ తారాసింగ్‌కు దత్తంచేసే తీర్మానాన్ని అతివాదులు వ్యతిరేకించారు గాని తీర్మానం 11-6 ఓట్లతేడాతో నెగ్గింది.

అకాలీదళ ఎన్నికల ప్రణాళికను కార్యవర్గం ఆమోదించిందని, ఒకటి రెండు రోజులలో విడుదలచేస్తానని ఒక అకాలీప్రముఖుడు వెల్లడించాడు. పంజాబీసుబా సమస్యపైనే పోటీ జరుగుతుందని కూడ ఆయన అన్నారు.

కార్యవర్గ సమావేశానంతరం పత్రికలవారితో మాట్లాడుతూ మాస్టర్ తారాసింగ్ తమ తీర్మానంలోని లక్ష్యార్థనలను (దర్యాప్తు సంఘసభ్యుల పేర్లు మార్చటం, పంజాబీసుబా ఇవ్వకపోవటమనే విచక్షణను విచారణీయాంశాలలో చేర్చటం) ప్రభుత్వం మన్నిస్తేనే తాము దర్యాప్తుసంఘంతో సహకరించగలమన్నారు.

మహిళలపట్ల కాంగ్రెస్ చిన్నచూపు

శ్రీమతి మనుమా బేగం అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవం 9: మహిళా అభ్యర్థులపట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం చిన్నచూపు చూపినందుకు సాంఘిక సంక్షేమశాఖమంత్రిణి శ్రీమతి మనుమా బేగం నేడు తీవ్ర అసంతృప్తిని వెల్లడించారు. వచ్చే ఎన్నికలలో స్త్రీలకు తగినంత ప్రాతినిధ్యము ఇవ్వలేదని చెప్పారు.

ఇచ్చిన కొద్దిమందికికూడా విజయావకాశాలు తక్కువగావున్న స్థానాలు ఇవ్వడము శోచనీయం అనికూడా ఆమె అన్నారు.

స్వవిషయం చూట్లాడుతూ తాము ఒకస్థానము కోరితే ఎన్నికల సంఘము మరొక స్థానము మంజూరు చేసిందని అసలు ఆ స్థానానికి తాము దరఖాస్తే పెట్టలేదనికూడా ఆమె తెలియచేశారు. ఈ విషయాన్ని అధిష్ఠానానికి విన్నవించనున్నట్లుకూడా ఆమె చెప్పారు.

గంటకు 4070 మైళ్ళు

విమానవేగంలో కొత్త రికార్డు

ఎడ్వర్డ్ ఎయిర్ బేస్ (కాలిఫోర్నియా), నవంబరు 9: అమెరికా విమాన దళానికి చెందిన "ఎక్స్-15" అనే రాకెట్ విమానం నేడు ప్రయోగాత్మకంగా జరిపిన విహారంలో గంటకు 4070 మైళ్ళ వేగాన్ని అందుకొని రికార్డు స్థాపించింది.

బాస్టియా (కార్సికా), నవంబరు 9: ఫ్రాన్సు పార్లమెంటు సభ్యుడు, ఈ నగరం మేయరు అయిన శ్రీ జెక్సీ ఫజీయనిల్లీ నివసించే మేడ సమీపంలో ఒక ప్లాస్టిక్ బాంబు ప్రేలింది. జనరల్ డీగోల్ తిరుగుబాటుకాలంలో పర్యటించబోతుండగా ఈ పేలుడు జరిగింది.

సెంట్రల్ బోర్డు ఆఫ్ రెవిన్యూ

సవరణ నోటీసు

3-11-61 నాడు ఆంధ్రపత్రిక 2 వ పేజీలో ప్రకటన కాలంలో DA 1374(2)/61 ప్రకటన విషయమై ప్రకటన కోరినందున సమీపకేంద్రములలోనే గాక ఇనకమ్‌టాక్సు శాఖవారు ఇన్‌స్పెక్టర్ నియామకమునకై జరుపు పోటీపరీక్ష అహమదాబాదులో కూడా జరిపెదరు. తక్కిన వివరములు మారలేవు.

DA-1374(2)/61

ప్రపంచ ప్రఖ్యాత కాఫ్ సిరప్

కోరింత దగ్గులకు ఇతర అన్ని దగ్గులకు

ఫెర్టూసిన్

పిల్లలకు పెద్దలకు వాడదగినది

ఇండియాలో తయారుచేయువారు:

ఫ్రాంక్ రాస్ అండ్ కం॥ లి॥

కలకత్తా.

ఇటా ఫార్మి మెడ్

స్కాచ్(లైట్ బెవర్జీస్)(స్పిన్‌కట్స్)(ప్రాంతం)

వారితో యేర్పాటు ప్రకారం

పగంధరకంటె తక్కువకే 15 రోజుల వరకే

వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, స్వీప్ నిర్మాణం. 10 సంవత్సరములకు గ్యారంటీ.

జ్యాయెల్ క్రోమ్ రు. 38
15 జ్యాయెల్స్ క్రోమ్ రు. 48
17 జ్యాయెల్స్ క్రోమ్ రు. 58
21 జ్యాయెల్స్ క్రోమ్ రు. 68

మైదహరించిన ఏ వాచీకైనా కొత్తగా కొత్త విమత్తం రు. 5/- ఆదనం, తపాలా ఖర్చులు రు. 2/- ఏకెంటైనా కావలెను. కేరీలాగ్ కోసం వ్రాయండి.

ASHOK WATCH HOUSE
1/5 Banaji St, BOMBAY-1

అంతర్జాతీయ చలనచిత్ర సప్తాహం

మద్రాసు

1961 నవంబరు 11 వ తేదీ శనివారం కార్యక్రమము

(మూడు ప్రదర్శనములు)

న్యూ ఎలెఫెంట్ స్టేన్:	"రెడ్ ఇంక్" (హంగేరీ) (ఇంగ్లీషులో పేరు యివ్వబడినది)
ఓడియన్:	"ది థ్రీ ప్రెషర్స్" (జపాను) (ఇంగ్లీషులో పేరు యివ్వబడినది)
సెహిసీన్:	"ఎపార్టుమెంటు" (యు. ఎస్. ఎ.)
అశోక్:	"సహేలీ" (పాకిస్తాన్)
సన్:	"దనూబే వేవ్సు" (రుమేనియా)

పై చిత్రములతోకూడా, ఈ ఉత్సవములో పాల్గొనే ఇతర దేశ చిన్న చిత్రములుకూడా ప్రదర్శింపబడును.

ప్రతిదినము ప్రదర్శన వివరములు యిందు ప్రకటింపబడును

ఇండియన్ బ్యాంకు లి॥

ప్రధాన కార్యాలయము: మద్రాసు-1

121 బ్రాంచీలు — మద్రాసు సిటీలో 24 లోకల్ ఆఫీసులు

డిపాజిట్లు

* కరెంటు అకౌంట్సు
* సేవింగ్సు బ్యాంకు అకౌంట్సు
* రికరింగు డిపాజిట్టు స్కీము
* ఫిక్సెడ్ & షార్టుటర్మ్ డిపాజిట్లు
* మూడు సంవత్సరములు రొక్కపు సర్టిఫికేట్లు
* ఋణములు & అడ్వాన్సులు, సెక్యూరిటీల కొనుగోలు & అమ్మకము.

అన్ని విధములైన విదేశ మారక వ్యాపారము

ప్రస్తుతము జంక్షెడ్వూరు 'అరీ' రోడ్, 'బిషపూర్' వద్ద మామొక్క క్రొత్త బ్రాంచి పనిచేయుచున్నది.

ఇతర వివరములకు బ్యాంకు బ్రాంచీలలో

బి. ఎస్. సుందరం,
కార్యదర్శి.

గోవా నుంచి వైదొలగాలని పోర్చుగల్‌కు శ్రీముఖం

లోక్‌సభలో అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 9: గోవా, డయ్యూ, డామన్‌లనుంచి వైదొలగటానికి ఒక గడువు నిర్ణయించి పోర్చుగీస్ ప్రభుత్వానికి కడపటిసారిగా ఒక శ్రీముఖం అందజేయాలనే ఒక అనధికార తీర్మానాన్ని లోక్ సభ, నవంబర్ 24 వ చర్చిస్తుందని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. యమ్. బెనర్జీ సమర్పించిన యీ తీర్మానానికి చేదు జరిగిన అనధికార తీర్మానాల బాలట్‌లో ప్రథమస్థానం లభించింది. సభముందు చర్చకు ఉన్న ఒక తీర్మానం ముగియటంతోనే యీ తీర్మానం చర్చకు వస్తుంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్, రాస్ బిహారీ బోస్‌ల చితాభస్మాన్ని పూర్తి సైనిక మర్యాదలతో జపాన్‌నుంచి భారతదేశానికి తెప్పించవలసినదిగా గూడా యీ తీర్మానం కోరుతున్నది.

నవంబర్ 24 వ చర్చ జరుగవలసి ఉన్న యితర తీర్మానాలలో సుల్తాన్ సంబంధమైన రాజకీయ సమాధులను నిషేధించాలనికోరే తీర్మానమూ ఎన్నికల్లో డబ్బు ప్రభావాన్ని అణచివేయటానికి తీసుకొనవలసిన చర్యలను రూపొందించటంకోసం ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన ప్రధాన రాజకీయ పక్షాల సమావేశము ఉన్నాయి.

18 మాసాల విచారణ తర్వాత మళ్ళీ ఉరిశిక్ష

కైరో, నవంబరు 8: ఒక అసియావాసికి, ఆఫ్రికనుకు, ఆసియావాసి భార్యను భూనీచేసిన నేరానికి సుప్రీం కోర్టు వేసిన శిక్షను అప్పీలు జరిగిన పిదప తిరిగి ఆపి; 18 మాసాలపాటు పునర్విచారణ జరిపి తిరిగి అదే శిక్షను వేసినట్లు నిన్న రాత్రి ఉరితీశారు. ఆసియావాసి పేరు పారాలాల్ మేలారపి బిన్నాస్.

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ కార్తీక శు॥ తదియ
1961 సం॥ నవంబరు 11 శనివారం
శు॥ తదియ. ప. 1-10; జ్యేష్ఠ ప. 10-47; వర్జ్యం సా. 6-34 ల 8-7 కు.
శు॥ చవితి నవంబరు 12 ఆదివారం
ఆ॥ చవితి ప. 11-48; మూల. ప. 10-6; వర్జ్యం ప. 8-33 ల 10-6 కు; వర్జ్యం రా. 7-20 ల 8-52 కు.

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొనరించిన
పరపర యుపాయము తన మనంబున కగు దా
పొదులకు నది సేయకునికి
పకారాయుధము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ కార్తీక శు॥ తదియ
శనివారం

రైలు ప్రమాదాలు

చిల్లర ప్రమాదాల సంగతి అట్లా వుంచినా, అప్పుడే ఈ సంవత్సరంలో రెండు మూడు పెద్ద రైలుప్రమాదాలు జరిగాయి. మొదటి ప్రమాదం ఏప్రిల్‌లో సిలుగురివద్ద జరిగింది. అప్పుడు 30 మంది దాకా ప్రయాణికులు, ప్రభుత్వం ఇచ్చిన లెక్క ప్రకారం, మరణించారు. ఆ తర్వాత అక్టోబరు 20 వ తేదీ నాడు ఘట్ సిలవద్ద బ్రహ్మాండమైన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 50 మందికి పైగా హతులైనట్లు ప్రభుత్వమే అంగీకరిస్తున్నది. కాని అనధికారులు ఈ లెక్క ఇంకా చాలా ఎక్కువగా వుంటుంది అంటున్నారు. ఇది ఇట్లా వుండగా, ఇప్పుడు ఆదోనికి 28 మైళ్ళ దూరంలో మద్రాసు - బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికిగురియై ముగ్గురు మరణించడము, పది మందికిపైగా క్షతగాత్రులు కావడము జరిగింది. ఈ అన్ని సంఘటనలనుబట్టి చూస్తే, రైల్వే కవాణాలో ప్రమత్తత అధికం అవుతున్నదని, అర్థం చేసుకోవలసివస్తున్నది.

మన దేశంలో రైలు ప్రమాదాలు జరగడం ఇదే క్రొత్త కాదు. ఇంతకుపూర్వం ఇంతకన్నా ఘోరమైన ప్రమాదాలు జరిగాయి. అప్పుడు అధికారులు ఈరకం ప్రమాదాలు జరగకుండా, తగు కట్టుదిట్టాలు చేయగలమని హామీలు ఇస్తూ వచ్చారు. కాని, ఇప్పుడు తిరిగి ఇట్లా వరుసగా ప్రమాదాలు జరగడం చూస్తే, ఈ హామీలు నిరుపయోగమైనవని తేలిపోతున్నది. ఇది ఇట్లా ఎందుకు జరుగుతున్నదీ కూడా అర్థం కావడంలేదు.

పరిస్థితి ఇట్లా నే వుంటే దేశంలో రైలు ప్రయాణం చేయడమంటే ప్రజలకు నిజంగా భయమైపోతుంది. పైగా ప్రభుత్వంకూడా ఈ ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నవో విచారించి, తిరిగి అవి జరగకుండా చూచేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు కన్పించడం లేదు. ఘట్ సిలా ప్రమాదాన్ని తీసుకుచూస్తే ఈ సంగతి బాగా విదితం అవుతుంది. ఎవరో రైలు పట్టాలకు వుండే సీలలను తొలగించడంవల్ల ఈ ప్రమాదం జరిగిందని అధికారులు అంటున్నారు. ఆ తొలగించడం కూడా 10-12 నిముషాలలో జరిగిపోయిందంటున్నారు. ఇది సాధ్యమా అసాధ్యమా అన్న ఆలోచన కూడా ఎక్కడా వున్నట్లు కన్పించడంలేదు.

అదీగాక ప్రమాదం జరిగిన తర్వాత కొనసాగించవలసిన రక్షణకలాపం విషయంలో కూడా ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులు సరిగ్గా లేవని ఘట్ సిలా ఉదంతంతో తేలిపోయింది. రైలు క్రిందపడి, విరిగిన పట్టాల మధ్య ఇరుక్కొన్న దురదృష్టవంతులైన ప్రయాణికులు యమయాతనపడుతూవుంటే వారిని రక్షించేందుకు అక్కడ నాధుడే లేడని, ఆ రక్షించే ప్రయత్నాలు జరగడానికి అనవసరంగా కాలయాపన చేయబడినదని తెలిస్తే మన రైల్వేవ్యవస్థ ఏ అధ్వాన్న పు స్థితిలో వున్నదో అభివ్యక్తం అవుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే, అందులో దెబ్బతిన్నవారికి తగుసహాయం లభించడం అసాధ్యం అవుతున్నప్పుడు ఈ రైల్వేలు, ఈ అధికారులు వుండి ఏమిలాభమన్న ప్రశ్న కూడా ఉదయిస్తుంది.

దక్షిణాది ప్రాంతాన్ని తీసుకుచూస్తే, ఈ రైలు ప్రమాదాలకు, అవి చిల్లర వే అనుకోండి, ఈమధ్య కొరత ఏమీ లేదు. ఎక్కడో ఏ గూడ్సు బండో తల్లక్రిందులు కావడం, రైలు ఏ ఎద్దుబండినో ఢీకొనడం, బోగీలు పట్టాలు తప్పడం మొదలైన ఘోరాలు చాలా జరుగుతున్నాయి. కాని ఇటువంటి ప్రమాదాల విషయం అధికారులు పట్టించుకుంటున్నట్లే కన్పించడంలేదు. ఇప్పుడు ఆదోని నాడు ఘట్ సిలవద్ద బ్రహ్మాండమైన ప్రమాదం జరిగింది. ఈ రైలు ప్రమాదమే వుంది. ఇది ఎందుకు జరిగిందో ఇంకా సరిగా తేలలేదు. అధికారులు మాత్రం రైలు కోసిగి స్టేషన్‌లో ప్రవేశిస్తూ, ఇసుకమేటలో ప్రవేశించిందని, దానితో ఇంజను బోల్తా కొట్టిందని అంటున్నారు. రోజూ రైలునడిచే దారిలో ఈ ఇసుకమేటలు ఎక్కడ నుంచి వచ్చిపడ్డాయి? ఎందుకు వచ్చిపడ్డాయి? అంటే ప్రత్యుత్తరం లేదు. ప్రధానమైన రైలు మార్గంలో ఇసుకమేటలు పడితే ఎవరు ఎందుకు చూడకుండా వదిలిపెట్టారో కూడా అవగతం కాకుండా వుంది. ఇదికూడా ప్రయాణికుల క్షేమంపట్ల, రైలు ప్రయాణాలపట్ల అధికారులకుగల అశ్రద్ధనే వ్యక్తం చేస్తుంది.

ఇప్పటికైనా, కేంద్రాధిపతులు, రైల్వేబోర్డువారు ఈ ప్రమాదాలనుగురించి విచారణ జరిపించి, వాటిని వారణోపాయాలను సుస్థంగా ఆలోచించవలసి వున్నది.

చదువు చాలించాక స్వదేశానికి వెళండి

భారతవిద్యార్థులకు శ్రీ నెహ్రూ హితవు

వాషింగ్టన్, నవంబరు 9: విదేశాలలో విద్యా విజ్ఞానాలు సంపాదించిన భారతవిద్యార్థులు స్వదేశానికి మరలి వచ్చి దాని పునర్నిర్మాణానికై కృషి చేయాలని ఆర్థికంగా త్యాగంచేయవలసి వచ్చినా సరే- ప్రధాని శ్రీ నెహ్రూ నన్ను ఒక విజ్ఞప్తి చేశారు.

భారతవిద్యార్థులు, ఇతర భారతీయులు పాల్గొన్న ఈ సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ ఈ విద్యార్థులను విదేశాలకు పంపటంలో భారతదేశం త్యాగంచేసింది గనుక, వారు దేశానికి సేవజేయవలసిన ఋణపడివున్నారని, ఆ ఋణం తీర్చుకోవడం వారి సాంఘిక గౌరవమని చెప్పారు. "మీరు కొన్ని ప్రత్యేక వసతులు నాశించారు. కాని వాటితోపాటు బాధ్యతలు కూడా వున్నాయి." అని వివరించారు.

భారతవిద్యార్థులు చదువు ముగించుకున్నా, అమెరికాలోనే ఇంకా ఏదో ఒక పనికన వుండిపోతున్నారని స్వదేశి వాతావరణం బహుళ వారికి నచ్చకపోవడమే ఇందుకు కారణమని, ఇదివరకే భారత అధికారులు శ్రీ నెహ్రూకు ఫిర్యాదుచేశారు. అయినా శ్రీ నెహ్రూ దాన్నిగురించి ఈ సమావేశంలో ప్రస్తావించలేదు.

అనంతపురంజిల్లాలో మొమనివారణ కృషి

ప్రభుత్వంనుంచి సొమ్ము రాక

అనంతపురం, నవంబరు 7: అనంతపురం జిల్లాలో మొమనివారణ చర్యలకుగాను రెండవదఫా మంజూరుచేసిన పదిలక్షల రూపాయలు, పదిహేను రోజులనాడు ఆ మొత్తం మంజూరు జరిగినా జిల్లాకు చేరలేదని ముఖ్యమంత్రి సంజీవయ్య కిందటివారం ఇక్కడకు వచ్చినప్పుడు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చిదంబర రెడ్డి ఫిర్యాదుచేశారు. దీనిమీద ముఖ్యమంత్రి ఆ జిల్లాకి చేరిన తక్షణమే 7½ లక్షలు పంపినట్లు జిల్లా కలక్టరు శ్రీ బాలకృష్ణన్ వెల్లడించారు.

అనంతరం అర్జున కళాశాల ఫీజిక్సు శాఖ ప్రధానోద్యోగిపదవిని తీసివేస్తూ ప్రభుత్వంనుంచి ఇదివరలో ఉత్తరువులు వచ్చాయి. ఇదిలావుండగా పురపాలక సంఘం వారు, శాసనసభ్యులు శ్రీ రామాచార్యులు ప్రభృతులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈవిషయంకూడా ముఖ్యమంత్రి రాజధానికి చేరగానే విద్యాసంస్థితో చర్చించి, ఇదివరలో జారీచేసిన ఉత్తరువును తాత్కాలికంగా నిలుపుచేసినట్లు తెలుస్తున్నది.

ప్రజావిన్నపాన్ని పాటించి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇలా తుదర్చలు తీసుకున్నందుకు ఈ ప్రాంతంవారు వారిని కొనియాడుతున్నారు. (స్వ.వి.)

ఆహారోత్పత్తిలో వెనుకబడిన దేశాలు

పరిస్థితులను మార్చడానికి చర్యలు; పాటిల్ వివరణ

రోమ్, నవంబర్ 7: ఉత్పత్తి, సరఫరా, కొనుగోలు సమాన స్థాయిలో వుంచేందుకు శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు విన్నవించారు.

శ్రీ పాటిల్ ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ మహాసభలో మాట్లాడుతూ, అందుబాటులోవున్న సాధన సంపత్తులను సద్వినియోగ పరచుకుంటూ, ఒక కార్యక్రమాన్ని రూపొందించుకోవడం ద్వారా వెనుకబడిన దేశాలు అభివృద్ధిని సాధిస్తే, ప్రపంచసంస్థలు పర్యవేక్షించి, కార్యక్రమాన్ని సక్రమ మార్గాల నడిపించడానికి వీలవుతుందని చెప్పారు.

ముక్కు చెవి జబ్బులకు ప్రత్యేక చికిత్సాలయం

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం: సరోజినీదేవి ఆస్పత్రి మార్పు

హైదరాబాదు, నవంబరు 9: ముక్కు, చెవి, గొంతుక జబ్బులకు ప్రత్యేకంగా ఒక చికిత్సాలయాన్ని ఏర్పాటుచేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. మునుపు శ్వేత నైజాల యంగామాత్రమేవున్న సరోజినీదేవి ఆస్పత్రిని ఈ జబ్బులను నయంచేయడానికి అనుగుణంగా మార్చారు.

గాంధీ వైద్యకళాశాలలో ఆఫ్ లాల్జీ ప్రొఫెసర్ డా॥ పి. శివారెడ్డిని ఈ ఆస్పత్రికి సూపరింటెండెంట్‌గా నియమించారు.

ముక్కు, చెవి, గొంతుక జబ్బుల చికిత్సకు ఒక ప్రత్యేక ఆసుపత్రిని నెలకొల్పే అవకాశాన్ని పరిశీలించుటకు ప్రత్యేకాధికారిగా డా॥ ఎ. బి. నారాయణరావును నియమించారు.

బాణాసంచా ప్రేలిముగ్గురి మృతి: 6 ఇళ్ళు దగ్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 9: దీపావళి పండుగ సందర్భంలో బాణాసంచా ప్రేలుళ్ళవల్ల ఆంధ్రలోని వివిధ ప్రాంతాలలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు.

ఈనెల 7 వ తేదీన గుంటూరు లాలాపేట ప్రాంతంలో నివసిస్తున్న స్వామి చినపాల వెంకయ్య మంచుసుండు సామాను చేలమీద నూరుతూండగా ప్రేలుడు సంభవించింది. అదే సమయంలో అక్కడకువచ్చిన 11 ఏళ్ళ బాలుడికి గాయాలు తగిలాయి. ఇద్దరినీ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా స్వామి వెంకయ్య మరణించారు.

రాజోలు తాలూకాలోని అనురు గ్రామంలో ఈ నెల 6 వ తేదీన మందుగుండు నూరుతూండగా ప్రేలి విజ్జపు రామకృష్ణమూర్తి (20) చనిపోయారు. చేయవలోవున్న మరియిద్దరికి గాయాలు తగిలాయి.

పశ్చిమ గోదావరిజిల్లా అత్తిలిలో 7 వ తేదీన టపాకాయల కొల్చడం వల్ల 6 ఇళ్ళు దగ్ధమయినాయి. మైపాల బంగారయ్య అనేవ్యక్తి చనిపోయారు.

అణ్వస్త్ర పరీక్షలు యుద్ధ వినాశనానికి దారితీశాయి

ప్రెస్ క్లబ్ ఉపన్యాసంలో నెహ్రూ హెచ్చరిక

వాషింగ్టన్, నవంబర్ 9: 'సోవియట్ రష్యా అణ్వస్త్ర పాటవపరీక్షలు పునఃప్రారంభించటం, దాని హానికరం, వినాశకరం' అని తాము విశ్వసిస్తున్నట్లు ప్రధాని నెహ్రూ నిన్న అన్నారు.

నేషనల్ ప్రెస్ క్లబ్ వారు తమ గౌరవార్థం ఏర్పాటుచేసిన ఒక విందు సమావేశంలో ప్రధాని నెహ్రూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ సోవియట్ రష్యా తిరిగి అణ్వస్త్రపాటవపరీక్షలు ప్రారంభించటం యుద్ధమనివార్త్వం ఏర్పడటానికి కారణభూతమైందని అభిప్రాయపడ్డారు.

'భారతదేశం పాకిస్తానితో సహకరించాలని సదా వాంఛిస్తున్నది' అని ప్రధాని నెహ్రూ అన్నారు.

'మీ జీవితకాలంలో ఉభయదేశాలనూ తిరిగి విలీనంచేసే అవకాశాలను పరిశీలించవలసింది' అని ఒక విలేఖరి కోరగా ప్రధానమంత్రి, రాజకీయ సమైక్యతను సూచించటం తమకు ఇష్టం లేదని అన్నారు. అందుకు కారణం వివరిస్తూ శ్రీ నెహ్రూ 'మేమిలా సూచిస్తే వారు తమను మేము మింగివేయ చూస్తున్నామని భావిస్తారు. మా ఉద్దేశ్యం అదికాదు' అన్నారు.

జర్మనీలోని రెండుభాగాల మధ్యా ఇతోధిక సంబంధాలు, సహకారమూ చెందాలంటమే తమ అభీష్టమని శ్రీ నెహ్రూ అన్నారు. 'జర్మనీ సమైక్యతే యుద్ధంద్వారా మాత్రమే సాధ్యమౌతుంది. లేకపోతే ఉద్రిక్తతలు తిరిగి వాతావరణం మారితే ఇది సాధ్యమౌతుంది. అని శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారు.

తాము ఏ తటస్థకూటమికీ సంబంధించిన వారం కామనీ, అలాంటి ఏ కూటమికీ తాము నాయకులమూ కామనీ శ్రీ నెహ్రూ వివరించారు. ఏ కూటమికీ చెందని ఇతరదేశాలతో సహకరించి అప్పుడప్పుడు వారికి మంచి సలహాలు ఇవ్వవలసిమాత్రమే తాము కోరుతున్నామని శ్రీ నెహ్రూ వివరించారు.

అణ్వస్త్ర పాటవపరీక్షలవంటి సమస్యలపై, కొత్తగా స్వాతంత్ర్య సముపార్జన చేసిన దేశాల భావనా సరళిని వివరించవలసిందని కోరగా శ్రీ నెహ్రూ 'అణుశాలన్నీ స్వంతి సమస్యలతోనే పూర్తిగా నిండి ఉన్నాయి. దెబ్బతినే లాంటి సమస్యలు వాటి మనస్సులలో ఏ చిహ్నమో ఉన్నాయి. ఈ సమయంలో ఆఫ్రికన్ సమస్యలు వారికి అత్యంత ముఖ్యం' అన్నారు.

ఇండోచైనాపై కమ్యూనిస్టు ప్రభావాన్ని అరికట్టటానికి సైనిక జోక్యం మంచిపద్ధతి కాదని ప్రధాన మంత్రి అన్నారు. అంతర్జాతీయ సంఘం అక్కడ తన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేట్లు చూడటం, ఆ సంఘంలో విలయత్నాం ప్రభుత్వాలు సహకరించేట్లు చూడటం మన్నగు ఇతర మార్గాలు కమ్యూనిస్టు ప్రభావాన్ని అరికట్టటానికి మంచి మార్గాలని శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారు.

ఇండోచైనా ద్వీపకల్పమంతటా కమ్యూనిస్టు ప్రభావం విస్తరిస్తుంటే ప్రజాస్వామ్య చేతనైన భారతదేశం అందోళన చెందడా అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ 'ఇండోచైనాలో అలా జరగటం నాకు ఇష్టం లేదు' అని అన్నారు.

'అయినా తనకు కావలసిన ఆర్థిక సామాజిక విధానాలను రూపొందించుకునే అధికారం ఆయాదేశాలది అని నా అభిప్రాయం. అయితే కమ్యూనిస్టు ప్రభావం అంటే అందులో చాల విషయాలు ఉన్నాయి. అందులో ఇతర ప్రభుత్వాల ప్రమేయం చాల ఉంది. అందువల్ల ఇతర దేశాలలో ముడిపడిన ఈ కమ్యూనిస్టు ప్రభావం పరిస్థితిని తలక్రిందులుచేసే అనేక ఇక్కట్లను సృష్టిస్తుంది. ప్రజలపై ఏ విషయాన్నీ బలవంతంగా రుద్దటం నాకు ఇష్టంలేదు' అని ప్రధానమంత్రి వివరించారు.

పాశ్చాత్య రాజ్యాల వలసవాదానికి ప్రాధాన్యత క్షీణిస్తున్నదని ప్రధాని నెహ్రూ అభిప్రాయపడ్డారు. అయితే అంగోలాలో జరుగుతున్నది భయంకరకాండ. దీనిప్రభావంగురించి ఆసియా ఆఫ్రికా ప్రపంచంలోని తదితర ప్రాంతాలు కూడ ఆందోళన చెందుతున్నాయి. వలసతత్వంలోని పరమ నైచ్యానికి అంగోలా ప్రథమశ్రేణి ఉదాహరణ. అందువల్ల వలసతత్వ వ్యతిరేక జ్వాలాజ్వలనానికి అంగోలా దోహదంచేస్తూనే ఉండటం సహజం' అని ప్రధాని నెహ్రూ అన్నారు.

"ఐరోపాదమిష్టి విధానపట్ల భారతదేశంలో విమర్శ పుత్సాహం కనుపించలేదు. దానివల్ల మాకు, మా ఎరుకునకు చాలా దెబ్బ. మా అభివృద్ధికి ఈ ఎరుకయులు చాలా ముఖ్యం."

"యుద్ధఫలితంగా తూర్పు-పశ్చిమ జర్మనీల సరిహద్దులు నిర్ణయమైనాయి. తుది నిర్ణయం జరిగివుండకపోయినా, ఇన్నేళ్ళు అలా నిలిచిపోవడంలో, ఇంచుమించు తుదినిర్ణయం పొందగానే వ్యవహారం సాగుతూ వచ్చింది. ఉద్రిక్తతల సడలింపు, అనుమానాల నివృత్తిద్వారా గాని లేదా మరోయుద్ధం వల్లగాని ఈ పరిహద్దులను మార్చవచ్చు. రెండు జర్మనీలు అనేక విషయాలపై పెక్కు సంవత్సరాలుగా సహకరిస్తూవున్నాయి. ఈ సంబంధాలు వృద్ధికావాలనే నా వాంఛ."

"సమితికార్యాలయం ఆ మెరికా నుంచి మార్చాలన్న సూచనలో కొంత ప్రయోజనం వుండవచ్చు. కాని మార్చాలంటే అదంతా ఒక పెద్ద వ్యవహారం."

విలేఖరులు వ్రాసిచ్చిన అనేక ప్రశ్నలకు శ్రీ నెహ్రూ ఫలితాలతో సమాధానాలిచ్చారు. అంతా నవ్వులమయమైపోయింది.

ఒక విలేఖరి: "మీరు మావైపో లేక కమ్యూనిస్టులవైపో తేల్చుకోండామని చాలా ఎందుగా ప్రయత్నిస్తూ వచ్చాను. నిజమయిన లటసునికి ఇచ్చే నిర్వచనం ఇదేనా?

శ్రీ నెహ్రూ: అంటే ప్రశ్నించేవాని మనస్తత్వం గురించి నా అభిప్రాయం చెప్పమనేనా అడిగేది?

ప్ర: తప్పు-ఒప్పు మధ్య తటస్థులుగా ఎలా వుంటారు?

నెహ్రూ: ఏది సరి అయితే దానిని సమర్థించాలి. కాని తప్పుచేస్తూ ఒప్పుగా చెప్పకు సేవాళ్ళు చాలామంది వున్నారు. కనుక ఈ సమస్య చిక్కుయినది. శాంతి స్వభావుడయిన వ్యక్తి పరిణామాలను గురించి ఆలోచించకుండా ఫలానా వైఖరి అంటూ అవలంబించవచ్చు. కాని ఒక రాజకీయవాది అలా చేయలేడు. సవయిన పనికోసమే ప్రయత్నిస్తాడు. ఫలానా పని సమంజసమే అని కూడా అతనికి తోచవచ్చు. కాని ప్రజాస్వామిక దేశంలో అతను ఆభావాన్ని ఇతరులకు చెప్పితీరాలి. యోగి అయినవాడు చెప్పక్కర్లేదు. అందుకే అతనికి మనము రాజకీయనాయకుడని పేరు పెట్టి ఉంటాము."

"చేసినవో ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు శ్రీ జాన్ కాస్‌గ్రోవ్ తమ పరిచయ ప్రసంగంలో చర్చిల్ ఇదివరలో అన్న మాటలను పునరుచ్చరించారు. భారతనాయకులు పరిపాలనాసామర్థ్యంలేని బలహీనులని చర్చిల్ అప్పుడు అన్నారు. కాని ఆ చర్చిల్ నే మేం మాపైపుకు త్రిప్పకోగలిగాం. ఈవాడు ఉభయులు మంచి స్నేహితులం."

"జనాభాను పరిమితం చేయడంలో భారతదేశం మంచి అభివృద్ధినే సాధించింది. కుటుంబ నియంత్రణ బాగానే సాగుతున్నది. ఏమయినా ఇదంతా కొంతకాలం పట్టుతుంది. ఆ దేశాలతో జరిగి బాధేదీ కలగలేదు."

ప్రశ్నోత్తర సమయానికిముందు శ్రీ నెహ్రూ ఇలా ప్రసంగించారు:

"ఆటమిక్ హంతకులతో భారతి ఆర్థిక నీతి ఘోరంగా భంగపడింది. దృఢతంత్రం లభించేవాటికి ఆర్థిక పురోభివృద్ధి సాధించి వుండలేదు. కాని కొన్ని రాష్ట్రాలదేశాలు పూర్తి స్వాతంత్ర్యం సంపాదించుకు నేటప్పటికే చాలా ఆర్థికవృద్ధిని సాధించగలిగాయి. ఆయా సమస్యల సాధక బాధకాలు గుర్తిస్తే, మేము కొద్దో గొప్పో ముందుకు సాగామని చెప్పగలను. కనుక భవిష్యత్తు పట్ల విశ్వాసంవున్నది. గ్రామాలలో విద్యావ్యాప్తి విప్లవాత్మకంగా సాగుతున్నది. గ్రామాల స్వరూపమే మారిపోతున్నది."

"భారతదేశంలో మతసఖ్యత వున్నది. పరమతిసహనమే మా సంప్రదాయం. మాచరిత్ర తిరగవేస్తే ఈ సహనం, సమజీవనం అనేవి మీకు గోచరిస్తాయి."

"మా విదేశాంగ విధానం ప్రాతిపదిక స్వాతంత్ర్యసిద్ధికి మనుపే వేయబడింది. మా సంప్రదాయానికి, ఆలోచనా ధోరణికి, అనుగుణంగానే వున్నది. మమ్మల్ని తటస్థులు అని ఒక్కసారి పిలుస్తూ వుంటారు. కాని అది సరికాదు. కూటాలకు చెందనివారు అంటే బాగుంటుంది. అనగా ఏ సైనికకూటమితోను పాల్గొనలేనివారు అని అర్థం. నేను తటస్థవనా, నాయకుడినీకాదు, అసలు అటువంటి పదమూ లేక కూటమికూడాలేదు. మా ప్రజలు నన్ను గౌరవిస్తున్నారు. నేను ఇంతదేశానికి జేనికీ నాయకుడిని కాదలచలేదు."

మాలవ్యా శత జయంత్యుత్సవాలు

శ్రీ నెహ్రూ విజ్ఞప్తి: డిశంబరు 25 నుంచి ప్రారంభం

అలహాబాదు, నవంబరు 7: పండిత మదన మోహనమాలవ్యా శతజయంత్యుత్సవాలను డిశంబరు 25 వ తేదీనుంచి 31 వ తేదీవరకు భారీఎత్తున జరపడానికి లగిన ఏర్పాట్లు చేయవలసిందిగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తో రాసిన అభిలాషలో మాలవ్యా శతజయంత్యుత్సవాల సంఘం కార్యదర్శి తెలియజేశారు.

నిధులను సమకూర్చడానికి సంఘం వారు విరాళాల చేసిన విజ్ఞప్తులను ముఖ్యమంత్రులకు, ఉపాధ్యక్షులకు శ్రీ నెహ్రూ పంపారు. ఈ సంఘానికి శ్రీ నెహ్రూ అధ్యక్షులు.

ప్రజాసోషలిస్టు పార్టీ

ఉత్తరప్రదేశ్‌లో మూకుమ్మడి రాజీనామాలు

అలహాబాదు, నవంబరు 6: ఉత్తర ప్రదేశ్‌లోని ప్రాచ్యప్రాంతానికి చెందిన గోరఖ్ పూర్, బస్తీ, దేవరియా, జౌనపూరి అజంఘర్ జిల్లాలనుంచి దాదాపు 9000 మందికి పైగా ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామాలు ఇచ్చి సోషలిస్టు పార్టీలో చేరారని పార్లమెంటు సభ్యుడు శ్రీ శివన్‌లాల్ సాక్సేనా నేడు ప్రకటించారు. శ్రీ సాక్సేనా గతవారమే ప్రజాసోషలిస్టు పార్టీ నుంచి రాజీనామా ఇచ్చి వేశారు. ప్రజాసోషలిస్టు పార్టీ ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రవర్తిస్తుండడమే తమ రాజీనామాకు కారణమన్నారు.

తెహరాన్‌లో 90 మంది కమ్యూనిస్టుల అరెస్టు

టెహరాన్, నవంబరు 8: ఇస్ఫాహన్ వద్ద ట్యూడె కమ్యూనిస్టుపార్టీకి చెందిన 90 మందిని అరెస్టు చేశారు.

ఇప్పుడు అరెస్టయిన వారిని మిలటరీ కోర్టులో విచారణ జరుపుతారు.

ఒక్కొక్కరికి పెద్ద కాల్పులు

ఒకని మృతి

బర్మా, నవంబరు 9: మాకాబాలీకు బాబా సర్వపేరుగలవారి బొమ్మను హత్తి గ్రామంలో విస్తులపడిగా కాలు కలిగి ఒక నుంచుపోయిన పోలీసులు రాత్రి కాల్పులు జరిపివస్తూను ఒక వ్యక్తి మరణించారు. ఈ గ్రామం యిర్రాడికి సుమారు 21 కిలోమీటర్లదూరంలోవుంది.

దాదాపు నలభైమంది దాకా ఉన్నయీ గుంపు ఇళ్ళకు కర్రలతో పోలీసులమీద దాడిచేసిన ఫలితంగా ఆగంతకుడు పోలీసులు గాయపడ్డట్టు తెలియవచ్చింది. వీరిలో ఒక జిల్లా స్పెక్టరు కూడా ఉన్నారు.

మద్యపాన నిషేధం సందర్భంగా పోలీసులు ఆ గ్రామానికివెళ్ళి దాడిజరిపినట్లు తెలుస్తున్నది. ఈ దాడిలో పోలీసులు యిద్దరిని అరెస్టు చేశారు.

సత్యవేడు పంచాయతీ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

కాళహస్తి, నవంబరు 8: సత్యవేడు పంచాయతీ సమితికి అధ్యక్షులుగా శ్రీ కె. యం. చంద్రశేఖర రెడ్డి, కాలువపాలెం మెజారిటీతో ఎన్నికయినారు. వీరికి 81 వోట్లు రాగా, వీరితో పోటీచేసిన శ్రీ ఇ. పెంగాసోలారెడ్డికి 27 వోట్లు వచ్చాయి. సమితి ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. చంద్రాయరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం అధ్యక్ష, ఉపాధ్యక్షులను పుష్పమాలలతో వారి అభిమానులు ముంచెత్తి, జీపుకారులో వెంకటగిరిలోను, ఇరుకంటంగ్రామంలోను ఊరేగించారు. చంద్రరెడ్డి ఆర్. డి. ఒ. శ్రీ పి. వెంకటాచలంశెట్టి ఈ ఎన్నిక జరిపించారు. (స్వ. వి.)

జనసంఘ ప్రత్యేక సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 8: భారతీయ జనసంఘం, భారతీయ ప్రతినిధి సభి ప్రత్యేక సమావేశాన్ని వారణాసిలో నవంబర్ 12 నుంచి నాలుగురోజుల పాటు జరుపనున్నట్లు ప్రకటన జరిగింది.

కేంద్ర కార్యవర్గ సమావేశం ఒక రోజు ముందుగానే (నవంబర్ 11న) ప్రారంభిం అవుతుంది.

రష్యా రాయబార కార్యాలయం

విద్యార్థుల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, నవంబర్ 9: అఖిలభారత విద్యార్థి కాంగ్రెసుకు సంబంధించిన దిమంది విద్యార్థులు రష్యా అగ్రదేశంలో చేర్చిన; పేర్చుతున్న అణ్వస్త్రాలను నిలపాలని; నిరసిస్తూ ఓపంట నడిచి, రష్యా రాయబారికార్యాలయంవద్ద ప్రదర్శన జరిపి, కృశ్చేవ్ పేరిటగల ఒక విజ్ఞప్తి పత్రికను సమర్పించారు.

"అభిలలోక యువకులతరఫున నిల్లు అతరఫున; మేము అగ్రరాజ్యాలను, ప్రజల ఆరోగ్యాన్నీ, జీవితాన్నీ రక్షించేయండని కోరుతున్నాం" అని ఆ విజ్ఞప్తి పత్రికలో వారు పేర్కొన్నారు.

కాంగోలో భారత దళాల ప్రవర్తన

బ్రిటిష్ పార్లమెంటులో ప్రశ్న

లండన్, నవంబరు 7: 'కాంగోలో సమితి అధ్యక్షుడ్యానగల భారతదళాలు పశ్చిమంలో స్వవిహరించాయనే ప్రచారంతో బ్రిటిష్ ప్రభుత్వానికి ఏ సంబంధమూ లేదని ప్రధాని మాక్మిలన్ ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖకు బహుశా ప్రచారం ఇవ్వటానికి ఏమిచేశారు' అని కార్మికపక్షీయుడు విలియం వార్‌బా నేడు పార్లమెంటులో ప్రశ్నించారు.

శ్రీ మాక్మిలన్ అందుకు సమాధానమిస్తూ తాము శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖను ప్రచురించమని ఆదేశించామన్నారు.

పరోక్షప్రశ్నకు సమాధానమిస్తూ భారతదేశంపట్ల నే బ్రిటన్‌లోకూడ అభిప్రాయాలు స్వేచ్ఛగా ప్రకటించుకోవచ్చునని, అందువల్ల పత్రికల అభిప్రాయాలకూ వ్యక్తుల ప్రకటనలకూ ప్రభుత్వం బాధ్యత వహించదని అన్నారు.

దొంగ పాస్‌పోర్టులున్న 32 మంది అరెస్టు

రాజమండ్రి, నవంబరు 8: దొంగ పాస్‌పోర్టులు కలిగివున్న 32 మందిని నేడిక్కడ కరాచీ పోలీసులు రెండు స్థానికహోటళ్ళలో అరెస్టు చేశారు.

కేంద్రం శీతవిన్నుకు-విరుగుడు

ఆర్యా, నవంబరు 1 వ తేదీ ఆంధ్రపత్రికయందు నాకు మాలకుపనుముల ప్రత్యేకముగా కనపడినవి. పంచాయతీ సమితి 1 అను సంపాదకీయము, రెండవది సర్దార్ పటేల్ జీవితమును గురించిన సంక్షిప్తవ్యాసము, మూడవది "కంబళిలో అన్నం" యుగం అను ప్రత్యక్ష (ర) సాక్షియొక్క లేఖ.

సంపాదకీయములో మనరాష్ట్రమును వెనుకబడియున్నందులకు మన నాయకులలో ఒద్దికలేకుండాయుండటం ఒక కారణముగా వ్యక్తపరచినారు. మన నాయకులు ఆత్మపరిశీలన చేసికొనవలసిన అవసరమును తెలియచేసినారు. మన నాయకులలో ఎంతమంది ఆ సంపాదకీయమును చూచియుంటారు? ఎవరైనా సాంఘిక సేవకులు ఈ విషయమును గురించి కృషిచేసిన మంచి పరిణామన కొనగలరు. రెండవది పర్దాదుపచేలు పద్ధతి అక్టోబరు 31 వ తేదీ రాయటం స్ఫూర్తి తెచ్చికొనగల రాష్ట్రప్రజలకు ఆ వ్యాసములవల్ల చాలా లాభము కలుగకలదు. భారతదేశపు ఉక్కుమనిషి పేరు జ్ఞాపకమునకు తెచ్చికొని మన నాయకులు భేదాభిప్రాయములను తోసిపుచ్చికొని మన రాష్ట్రము కొంతకుంగుబడువచ్చునంతవరకు ఎందుకు ప్రయత్నము చేయకూడదు. మూడవది "కంబళిలో అన్నం యుగం" నందు శ్రీ ప్రత్

"కేరళ ముస్లింలీగ్ నిర్ణయంలో ఆశ్చర్యంలేదు"

కాంగ్రెస్ అధిష్ఠానవర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు 10: కాంగ్రెసు పి. ఎస్. పి. సంఘం నుండి వీలిపోవాలని కేరళ ముస్లింలీగు చేసిన నిర్ణయం తమ కెట్లాంటి ఆశ్చర్యము కలిగించలేదని కాంగ్రెసు అధిష్ఠాన వర్గము ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ చెప్పారు. తమ కర్తవ్యాన్ని నిర్వర్తించుకొనే స్వేచ్ఛ లీగుకు వుందన్నారు.

మతిపక్షాలు గూర్చి ఇటీవల కాంగ్రెసు నాయకులు చేస్తున్న ప్రకటనలు ముస్లిములేసుపు రుచించకపోవటమే దాని పరిణామమే ఈ నిర్ణయం అని కూడా ఆయన అన్నారు.

ప్రతిపక్షములో కూర్చోవాలని లీగు చేసినవినిర్ణయంవలన రాష్ట్రశాసనసభలో కేరళ మిశ్రమమంత్రివర్గము స్థిరత్వానికి ఏమీలోటురాదని ఆ ప్రతినిధి స్పష్టంచేశారు. రాజకీయస్థాయిలో మతి శక్తులను ఎదుర్కొనాలనే కాంగ్రెసు నిర్ణయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ రేపు నివాసములో త్రివేంద్రమునకు బయలుదేరి వెడుతున్నారు.

గంటన్నరలో 20 లక్షల నిధి వసూలు

బెంగుళూర్, నవంబరు 9: బెల్గాంలో నిన్న ఒక్క గంటన్నర సేపు పాదయాత్ర సలిపి, కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి తారా కేశ్వరిసిన్హా అనేక సంస్థలనుంచీ, వ్యక్తులనించి కూడా సుమారు 20 లక్షల నిధిని వసూలు చేయగలిగారు. ఆమె దేశానికి చేలా పలి ఆర్థికసహాయాన్ని తెగించుకొనేందుకు, దేశంలోనే ఆర్థిక పదుపాయాలను పెంపొందించుకొనేందుకు వీలుగా, ప్రజాళికలకు పథకాలకు వెచ్చించేటందుకుగాను; అత్యధికంగా, నిధులను విరాళంగా ఇమ్మని విజ్ఞప్తిచేశారు.

కామన్వెల్త్ సభ్యత్వం గర్వకారణం

అక్రాలో బ్రిటిష్‌రాణి వెల్లడి

అక్రా, నవంబరు 10: కామన్వెల్తులో సభ్యత్వం కలిగివుండటం పట్ల ఘనా ఇస్తున్న విలువ, ప్రాముఖ్యతలను తమ పర్యటన ప్రపంచానికి చాటగలదని ఎలిజబెత్ రాణి నిన్నరాత్రి ఘనా ప్రజలకు చెల్లడిచేశారు.

సభ్యరాజ్యాలలోని సర్వజాతులను ఏకపటుంబంగా నిలబెడ్తున్న కామన్వెల్తులో సభ్యత్వం కలిగివుండటం గర్వకారణమని రాణి చెప్పారు.

విమానాశ్రయంలో బ్రిటిష్ రాణి దంపతులకు స్వాగతమిస్తూ, ఘనా అధ్యక్షుడు డా. న్క్రుమా వారి పర్యటన, 1959 లో ఫిలిప్ రాకుమారుడు ఘనా పర్యటించినప్పటికన్నా విజయోత్సాహాలలో ఎంతమాత్రం తీసిపోదని ఆశిస్తున్నామన్నారు. ఘనా వాసులు బ్రిటిష్‌రాణికి బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు.

విజయవాడ పార్లమెంటు సీటు

శ్రీ కె. ఎల్. రావు

కాంగ్రెసు అభ్యర్థి

విజయవాడ, నవంబరు 10: విజయవాడ పార్లమెంటునియోజకానికు కాంగ్రెసు అభ్యర్థిగా ప్రముఖ ఇంజనీరు డా॥ కె. యల్. రావు పోటీచేయనున్నారని తత్ఫలితంగా సభాపతి శ్రీ కాళేశ్వరరావు పదవికి రాజీనామా చేయనున్నారని ఒక ప్రకటనలో తెలియజేశారు. డిశంబరు నెల మధ్యలో కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖలోని తెలుపదనిని డా॥ రావు వదులుకొనగలరని కూడా వివరించారు. (స్వ. వి.)

విశ్వవిద్యాలయాల్లో కుల మత తత్వాలు

ఆత్మవినాశకరమని శ్రీ గిరి హెచ్చరిక

త్రివేంద్రం, నవంబరు 8: కుల మత భాషాతత్వాలు విజ్ఞాన నిలయాలయిన విశ్వవిద్యాలయాలలోకి ప్రవేశించటం మన దౌర్భాగ్యమని, స్వచ్ఛమయిన వైజ్ఞానిక వాతావరణాన్ని అవి కళంకితం చేస్తాయని కేరళ గవర్నరు, కేరళ విశ్వవిద్యాలయ అధ్యక్షులు అయిన శ్రీ వరాహగిరి వెంకటగిరి నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఇటువంటి ఆత్మవినాశకర భావాలకు స్వస్తిచెప్పి మన ఉజ్వల భవితవ్యాన్ని కాపాడుకోడానికి విద్యార్థులు ఉపాధ్యాయులు ముక్తకంఠంతో ఎదుర్కోవాలని చెప్పారు.

విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంలో ప్రధానవక్త డా॥ జకీర్ హుస్సేన్‌ను సభికులకు పరిచయంచేస్తూ, ఈ తరి హిందూస్థానంలో కన్నా, పాకిస్తాన్‌లో నే విద్యార్థులు క్రమశిక్షణాబద్ధులయి వుంటారని అలా అనియక్కడ అంతా సవ్యంగా జరిగిపోతుందని అనుకోడానికి వీల్లేదని, కొన్నిలోపాలు స్పష్టంగా కనపడుతున్నాయని వాటిని సత్వరం సవరించడానికి పూనుకోవాలని శ్రీ గిరి ఉద్బోధించారు.

మొత్తం 4,947 మంది అభ్యర్థులకు పట్టాలు సమర్పించారు. వీరిలో 1,218 మంది మాత్రమే స్నాతకోత్సవానికి హాజరయి పట్టాలు పుచ్చుకున్నారు. వీరిలో 541 మంది స్త్రీలు వున్నారు.

పోలీసు కాల్పులు

రంగూన్, నవంబరు 10: భారతీయ సినిమా ఒక దానిని ప్రదర్శిస్తున్నందుకు నిరసనగా థియేటరు వెలుపల మూగిన 200 మంది గుంపుపై పోలీసులు గత రాత్రి మూడు రౌండ్లు ప్రేల్చారు. నిన్న ఉదయమే హిందూ - ముస్లిం కలాటా జరిగింది. పోలీసులు దాదరగొట్టి 300 మందిని అరెస్టు చేశారు. రాత్రి మళ్లీ అల్లర్లు జరిగాయి పోలీసులు వచ్చి చెదిరిపొమ్మని ఆజ్ఞేంచారు. కాని గుంపు రాళ్ళు రువ్వింది. పోలీసులు కాల్పులు చేశారు.



ఆంధ్రరాజధానిలో పోలీస్ ఆఫీసర్ల క్రీడోత్సవాల పోటీలలో గెలిచినవారికి హైదరాబాదు జిల్లాకలెక్టర్ సతి శ్రీమతి వాసుదేవరావు బహుమతులు పంచిపెట్టారు.

పాక్ భారత్ లమధ్య ద్వేషభావం తగ్గింది

—విలేఖరుల గోష్ఠిలో నెహ్రూ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 10: భారతీయ సహనముగూర్చి మీరు ఇంతవరకు చెపుతున్న విషయాలు పాకిస్తాన్‌కు వర్తిస్తాయా అనీ మీ జీవితకాలములో మరల భారతదేశము పాకిస్తాన్ వికాతిగా రూపొందే అవకాశము వున్నదని విశ్వసిస్తున్నారా అని ప్రధాన మంత్రి నెహ్రూను ప్రశ్నించగా "స్థూలముగా చెపితే విభజన, తదనంతరముజరిగినసంఘటనల ఫలితముగా ఏర్పడిన వైరము చప్పబడిందని అనుకుంటున్నాను" ఆయన చెప్పారు.

"ఇరువైపుల ప్రజలతో విరోధ భావము ఏమీలేదు. కాని ఇదంతా ఇల్లా జరిగిందేనే విచారంమాత్రం వుంది. ఇది ఉన్నతస్థాయికి చెందిన రాజకీయ సమస్య" అని నెహ్రూ అన్నారు.

నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు వాక్సాక్షితో సన్నిహితసహకార భావముతో వ్యవహరించాలని భారతదేశము కోరుకుంటున్నట్లు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చెప్పారు. మేము ఎప్పుడూ పాకిస్తాన్‌తో స్నేహముగావుండాలనే అనుకుంటున్నామని ఒక ప్రశ్నకు సమాధానము ఇచ్చారు.

"ఇరువురూ కలసి పనిచేసి కొన్ని దేశాల పూర్వచరిత్ర, జీవనవిధానము, దేశభాషలు చాలావరకు ఒకటే" నని చెప్పారు.

"చీలిపోయి సగము పాకిస్తాన్‌లో, సగము భారతదేశములోవున్న కుటుంబాలు వేలకొలదివున్నాయి. ఈ స్థితి గవర్నర్లు, సేనానులు, రాయబారులతో సహా ఉన్నతస్థాయిలో కూడా సంభవించింది. పాకిస్తాన్‌తో కలిసి వుండటము నాకు చాలా సంతోషం. కాని అది ఎల్లా జరగాలో నేను చెప్పలేను. ఏదో విధమైన రాజకీయ సఖ్యతను సూచించడము కూడా నాకు నచ్చదు. నేను ఏదైనా చెపితే పాకిస్తాన్ మంత్రులు పాకిస్తాన్‌ను భారతదేశము కబళించాలని చూస్తోందనుకోవచ్చును.

అలాంటి ఉద్దేశ్యము మాకెన్నడూ లేదు. ఒక వేళ కలపుకున్నా భారము తప్పమరేమీకాదు. అయితే సాధ్యమైనంతవరకు సన్నిహిత సహకారం కొనసాగుతున్నాము." అని భారత ప్రధాన మంత్రి అన్నారు.

కాశ్మీర్ పరోక్షా నిర్ణయమునకు వ్యతిరేకంగా సమితి సిఫారసుచేసిన జనవాక్య నిర్ధారణ గురించి గూడా ప్రధాన మంత్రిని అడిగారు.

"కాశ్మీరులో యుద్ధవిరమణ జరిగి 13 సంవత్సరాలు అయింది. పేచీ వచ్చి 14 సంవత్సరాలు దాటింది" అని శ్రీ నెహ్రూ జవాబు ఇచ్చారు.

న్యాయశాస్త్రం ప్రకారం కాశ్మీరు భారతదేశముతో చేరినందున చిక్కు ఏర్పడింది. అందులో సందేహం ఏమీ లేదు. సమితి తాలూకు కమిషన్ అభిప్రాయం కూడా అదే. పాకిస్తాన్ నుండి కొండజాతుల సైన్యము వచ్చిపడి విధ్వంసకాండ, లూటీలు, ప్రారంభించారు. భారత్‌లో అలజడి ఏర్పడింది. అప్పుడు మేము కలుగజేసుకొని సైన్యాన్ని పంపాము. వారు వారిని తరిమివేశారు. తరువాత పాకిస్తాన్ సైన్యము వచ్చింది. అప్పటి నుండి ప్రతిష్టంభన ఏర్పడింది. పాకిస్తాన్‌కు అక్కడ వుండవలసిన ప్రమేయమేలేదు. సమితి చేసిన తీర్మానమును మేము అంగీకరించాం. అందులోవారు అనేక చర్యలను సూచించారు. కాశ్మీరునుంచి పాకిస్తాన్ సైన్యము దొలగాలనేది ముఖ్యమైన చర్యలలో ఒకటి. మిగిలినవి తరువాత వస్తాయి. ఈ చర్యలన్నీ పూర్తి అయిన తరువాత ఏదో ఒక రకమైన జనవాక్య ప్రస్తక్తి కూడా అందులో వుంది. అయితే పాకిస్తాన్ సైన్యము తొలగిపోకుండా అక్కడే తిష్టవేసుకొని చిక్కుల్లు కల్పిస్తోంది.

ఇది ఇల్లావుండగా అక్కడ అనేక మార్పులు జరిగాయి. కాశ్మీరు బాగా అభివృద్ధి అయింది. రెండుసార్లు ఎన్నికలుజరిగాయి. మూడు నెలల్లో మూడవ ఎన్నిక జరుగనున్నది. దానిని జనవాక్యమనే అనవచ్చు. ఇక అటువైపున ఎన్నికలులేవు. జనవాక్యమూ లేదు" అని ప్రధాన మంత్రి చెప్పారు.

సహకారంభం

ప్రధాని నెహ్రూ, అధ్యక్షుడు [illegible] చేసిన సంయుక్త ప్రకటన [illegible] సహకారంభంగా ఇక్కడ భావిస్తున్నారు. కామన్వెల్తు దేశాలు తమ అభిప్రాయాలను పరస్పరం తెల్పుకునే దశలలో న్యూఢిల్లీ వాషింగ్టన్‌ల మధ్య కూడా పరస్పరావగాహనా హార్దాలు ఏర్పరచాలని అధ్యక్షుడు కెనెడీ ప్రధాని నెహ్రూలు వాంఛిస్తున్నట్లు అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది. స్థూలమైన విధానాలు వివరాలు రూపొందించేటప్పుడు ఒక దేశం మరొక దేశానికి తన అభిప్రాయాలను తెలియచేసుకొని రెండవదేశపు అభిప్రాయాలను ముందుగానే తెలుసుకునే అవకాశం కలిగించాలనీ, ఆ తరువాత ఇప్పటవలెనే విడివిడిగా నిర్ణయాలు చేసుకోవాలనీ, ఏకాభిప్రాయం కుదరని సందర్భాలలో ఆ కారణాలన్నీ పూర్తిగా ముందుగానే తెలియపరచాలనీ, అలాచేస్తే వీలైనంతవరకూ తొలగించదగిన అంశాలను తెలుసుకుని తమ విధానాలనుంచి తొలగించుకోవచ్చుననీ ఉభయనాయకులూ అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

భారత అమెరికా సంబంధాలు అభివృద్ధిచెందడానికి కాశ్మీర్ సమస్య ఏవిధంగాను అవరోధంకాదనే భావాన్ని నెహ్రూ-కెనెడీ సంప్రతింపులు ధృవపరచాయని పరిశీలకులు భావిస్తున్నారు.

కాశ్మీర్ విషయంలో అమెరికా తాటస్థ్యం వహించటానికి ప్రాతిపదికగా మేయటం శ్రీ ఐసెన్‌హోవర్ అధ్యక్షుని హయాంలో భారత్‌లో పర్యటించిన ప్పుడే జరిగిందని కొందరు సూచించారు.

సంయుక్త ప్రకటనలో భారత పాకిస్తాన్ సంబంధాలసంగతి ప్రస్తావించటం జరిగింది. అయితే ఈ ప్రస్తావన కాశ్మీర్ సమస్య సందర్భంగా వచ్చిందికాదనీ, ప్రపంచ దేశాలమధ్య వివాదాలు సంఘర్షణలకు సంబంధించిన పరిస్థితులను గురించి చర్చించే సందర్భంగా వచ్చినదేనని భావిస్తున్నారు. అందువల్ల 'కాశ్మీర్ వివాదం' అనే పదాన్ని అసలు వాడకుండానే 'భారత్ - పాక్ సంబంధాలు' అనే పదజాలాన్ని సంయుక్త ప్రకటనలో ఉపయోగించినట్లు భావిస్తున్నారు.

పాక్ అధ్యక్షుడు అమెరికా పర్యటనచేసిన సందర్భంలో కాశ్మీర్‌ను గురించి చేసిన ప్రకటనను పాకిస్తాన్‌కు కరపత్రంగా ముద్రించి శ్రీ నెహ్రూ పర్యటన సందర్భంగా అమెరికాలో పంచిపెట్టింది. అయినా కాశ్మీర్‌ను గురించిన ప్రస్తావన నెహ్రూ - కెనెడీ సంయుక్త ప్రకటనలో లేనందున ఇది చాల ప్రముఖ విషయంగా పరిశీలకులు భావిస్తున్నారు.

సంయుక్త ప్రకటనలో శ్రీ కెనెడీ కాంగోలో సమితి అధ్వర్యాన గల భారతి సేనల కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. అంటే భారతి సేనలకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన వారిని మరొక విధంగా అపహాస్యం చేయటమేనని అధికారవర్గాలు వెల్లడించాయి.

'శాంతితో కూడిన సమైక్య కాంగో స్థాపన ఉభయదేశాల లక్ష్యంగా సంయుక్త ప్రకటన పేర్కొన్నది. అంటే ఈ విషయంలో ఇతర విరోధిదేశాలకన్నా అమెరికా దృఢధం భారతి వైఖరికి అత్యంత సన్నిహితంగా ఉందనే వాస్తవాన్ని ఎత్తి చూపటమే అని భావిస్తున్నారు.

బెర్లిన్ ప్రజల అభిప్రాయాలకు ప్రాముఖ్యత నివ్వాలనీ, బెర్లిన్‌కు గల వారిహక్కు న్యాయమైనదనీ అవసరమైనచో ఉభయులూ భేటీఅవ్వాలనీ సంయుక్త ప్రకటన పల్లవించింది. అంటే మా ప్రాధాన్యతలకు ప్రముఖ సమస్యపై ఉభయదేశాల అభిప్రాయాలు అతి సన్నిహితంగా ఉన్నాయని ఈ ప్రకటన ద్వారా తెలుస్తున్నది. ఈ వాస్తవాన్ని విమర్శకులు తిరచు మరచి పోతున్నారు. ఈ సందర్భంగా సంయుక్త ప్రకటనలో బెర్లిన్ అనే పదం వాడారేగాని 'పశ్చిమ బెర్లిన్' అనే మాట వాడకపోవటం గమనార్హమని పరిశీలకులు భావిస్తున్నారు. దీనికి కారణం ఏమిటంటే పాశ్చాత్యులకు పశ్చిమ బెర్లిన్‌పై గల హక్కులు ఉభయ బెర్లిన్‌ల మధ్య గల సంబంధాలతో సన్నిహితంగా ముడివడి ఉన్నాయి. పశ్చిమ బెర్లిన్‌లో రష్యనులకూ తూర్పు బెర్లిన్‌లో అమెరికనులకూ కూడా కొన్ని హక్కులు ఉండటంవల్లనే 'పశ్చిమ బెర్లిన్'కు బదులు 'బెర్లిన్' అనే వాడటం జరిగిందని పరిశీలకులు భావిస్తున్నారు.

మత్స్యపరిశ్రమాభివృద్ధి సప్తాహం

హైదరాబాదు, నవంబరు 9: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం తోడ్పాటులో మత్స్యపరిశ్రమాభివృద్ధి సప్తాహాన్ని ఈనెల 11 నుంచి 17 వరకు యిక్కడ జరుపనున్నారు. హుస్సేన్ సాగర్ మత్స్య కేంద్రంనద్ద ఇది జరుగుతుంది.

సప్తాహంతోపాటు ప్రదర్శనకూడా జరుగుతుంది. రాష్ట్రవ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారు. మత్స్య పరిశ్రమలో యిటీవల వచ్చిన కొన్ని ప్రయోజనకరమయిన మార్పులను చూపడమే ఈఉత్సవంయొక్క ముఖ్యోద్దేశం.

స్టాక్‌హోం, నవంబరు 6: సోవియెట్ యూనియన్ మరొక అణ్వస్త్ర ప్రక్రియను ప్రేల్చివుండవచ్చునని, ఉప్పలా శాస్త్రీయ పరిశోధనాశాలలో సమోదయిన తరంగాలనుబట్టి భావిస్తున్నారు.

8 సరుకు రవాణా నౌకల కొనుగోలు

జపాన్ సంస్థతో "జయంతి కంపెనీ" ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 9: 'జయంతి షిప్పింగ్ కంపెనీ' అనే ఒక ప్రైవేటు నౌకా వ్యాపార సంస్థ, జపాన్ నుంచి ఎనిమిది భారీ సరుకు రవాణా నౌకలను తెప్పిస్తున్నది. టోక్యోకు చెందిన మిట్సుబిషి నౌకా నిర్మాణ ఇంజనీరింగ్ సంస్థ, 'జయంతి' సంస్థల ప్రతినిధులు దీనికి సంబంధించిన కంట్రాక్టు పత్రాలమీద రాత్రి ఇక్కడ సంతకాలు చేశారు.

'జయంతి' సంస్థ అధ్యక్షుడు డా. జయంతి ధర్మతేజ, విలేఖరులతో మాట్లాడుతూ యీ నౌకలకు అయ్యే ఖర్చులో కొంతవరకు పెట్టుబడి జెట్టటానికి నౌకాభివృద్ధి నిధినుంచి కొంత బుణాన్ని యిప్పించవలసినదిగా భారతి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఉన్నామన్నారు. ఈ నౌకాఖరున ఒడంబడిక ఒకటి సంతకం కావలదని ఆశిస్తున్నానన్నారు.

ఒక్కొక్కటి 32250 టన్నులుండే యీ నౌకలు 1964 జూన్ నాటికి అందుతాయి.

జపాన్ సంస్థతో జరిగిన ఈ ఒప్పందం, భారతి నౌకా పరిశ్రమను బాగా ముందుకు తీసుకొనిపోయినట్లు, సంతకాల సమయంలో హాజరుగాఉన్న నౌకా పరిశ్రమ వ్యవహారాలమంత్రి శ్రీ రాజ్ బహదూర్ తెలియజేశారు.

డా. ధర్మతేజ మాట్లాడుతూ మొత్తం 72 వేల టన్నులఖరీదు మరో నాలుగు నౌకలను కొనటానికి తన కంపెనీ త్వరలో లండన్‌లో ఒక ఒడంబడిక కుదుర్చుకుంటుందన్నారు. ఈ నౌకలను హాలండులో నిర్మిస్తారు.

అమెరికా స్వాతంత్ర్య ప్రియత్వం

నెహ్రూ ప్రశంస

వాషింగ్టన్, నవంబర్ 6: 'ఉన్నపాలతో స్వాతంత్ర్యం రంగరించే దేశం అమెరికా. ఆ మహత్తర సదాచారంతోనే అమెరికా అభివృద్ధి చెందింది' అని ప్రధాని నెహ్రూ నేడు అధ్యక్షుడు కెనెడీతో అన్నారు.

నాల్గవసారి అమెరికాను దర్శిస్తున్నందుకు తమ హార్దాన్ని ప్రకటిస్తూ ప్రధాని నెహ్రూ 12 సంవత్సరాల క్రితం ఎన్నో ఆశలతో నేను అమెరికాకు వచ్చాను. అవి నెరవేరాయి. ఈ దేశపు మహత్తర విజయాల ఎడల ఎంతో ఆదరాభిమానాలతో నేను తిరిగి వెళ్లాను' అని శ్రీ నెహ్రూ అన్నారు.

పది సంవత్సరాల క్రితం తాను ఏర్పరచుకున్న వ్యక్తిగత సన్నిహిత సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని శ్రీ నెహ్రూ అన్నారు.

అమెరికా భారత్‌ల లక్ష్యాలు: ఆకాంక్షలు

ఒకటేనని ప్రధాని నెహ్రూ అభిభాషణ

వాషింగ్టన్, నవంబరు 9:

గత చరిత్ర, ఒకే లక్ష్యాలు, ఉద్దేశాలు, భవిష్యదాకాంక్ష- ఇవి స్నేహ, సహకార విషయంలో భారత్-అమెరికాలను సన్నిహితం చేశాయి అని ప్రధాని శ్రీ నెహ్రూ గతరాత్రి ఇక్కడ ప్రకటించారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ యిచ్చిన విందులో అధ్యక్షుడు శ్రీ కెనెడీ, ఆయన సతి సదా ఆరోగ్యంగా వుండాలనికోరుతూ ప్రధాని శ్రీ నెహ్రూ పానీయం పుచ్చుకున్నారు.

భారతి రాష్ట్రపతి ఆరోగ్యాన్ని, భారత-అమెరికా సంబంధాలు పరిఢిల్లాలని కోరుతూ శ్రీ రస్క్ పానీయం పుచ్చుకున్నారు.

ప్రస్తుత ప్రపంచపరిస్థితిలో మనలను స్నేహితులుగానూ, భాగస్వాములుగానూ వుంచేటువంటి సామాన్యశ్రేయస్సు, కోరికలు ముడివడివున్నట్లుగా ప్రజాస్వామ్యాలయిన మనదేశాల మధ్య సంబంధం వుంది" అని శ్రీ రస్క్ అన్నారు.

విప్లవాత్మకమైన భారత-అమెరికాల గత చరిత్రను శ్రీ రస్క్, శ్రీ నెహ్రూ నొక్కివక్కాణించారు. మహాత్మాగాంధి సందేశాన్ని అమెరికా భావించింది, శ్రీ రస్క్ వివరించారు. స్వాతంత్రపోరాటం సాగించిన అమెరికా విప్లవనాయకులనుండి భారత్ పొందినప్రేరణ, ఉత్సాహాన్నిగూర్చి శ్రీ నెహ్రూ మాట్లాడారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ బెంజమిన్ ఫ్రాంక్లిన్ జీవితచరిత్ర ప్రథమ ప్రతిని శ్రీ రస్క్ శ్రీ నెహ్రూకు బహూకరించారు.

అమెరికా స్నేహము, ఆతిథ్యాల పట్ల తనకున్న వెనుకటి అభిప్రాయాలు ఈ పర్యటనలో బలపడినవని శ్రీ నెహ్రూ అన్నారు. "మేము సదా అమెరికా ప్రజలను అంగీకరించజాలక పోవచ్చు. అయితే ఎల్లప్పుడూ మీరు కొన్నవిధాల మాకు సన్నిహితంగా వుంటున్నట్లు కనపడుతారు. కొన్ని మీ లక్ష్యాలను మేము తీసుకున్నాము" అని శ్రీ నెహ్రూ చెప్పారు. తుమిందడంలోని విలువను బెంజమిన్ ఫ్రాంక్లిన్ సూక్తులు మహాత్మాగాంధిని సూచిస్తవని శ్రీ రస్క్ చెప్పగా "అది నిజము. కాని ఆ పద్ధతి నా దేశపు పూర్వీకులలోచాలామందిలో మీరు చూడగలరు. వారిలో కెల్ల మహాపురుషుడు బుద్ధుడు. ప్రతి ఒక్కరు విజయం సాధించుతూ, ఎవ్వరికీ కీటమి భావం కల్గకపోవడమే గొప్పవిజయమని బుద్ధుడు సూచించాడు. ఓటమి భావం కర్థిలేనే గందరగోళము ఏర్పడేది. దీన్ని సాధించడం కష్టమేకావచ్చు. కాని అలాంటి విజయము చాలా సహాయకారి అని శాశ్వతమైనదనడంలో నాకు సందేహము లేదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

భారత్‌కు రు 667 లక్షల బ్రిటిష్ ఋణం

వప్పందాలపై సంతకాలు: 25 ఏండ్ల గడువు

న్యూఢిల్లీ, నవంబర్ 10:

భారతదేశానికి మరో రు. 6.67 కోట్లు ఋణాన్ని బ్రిటన్ మంజూరు చేసింది. దీనికి షరతులు లేవు. ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

బ్రిటన్ నుంచి వచ్చే దిగుమతులకు ఈ రు0 లక్షల పౌండ్ల స్టెర్లింగులమొత్తాన్ని వినియోగించ వీలవుతుంది. పైగా ఈ ఋణం తిరిగి చెల్లించేందుకు 25 ఏండ్ల గడువు ఇచ్చారు. మొదటివాయిదా ఏడేళ్లకుగాని చెల్లించనక్కర్లేదు.

బ్రిటన్ భారతదేశపు తృతీయ ప్రణాళికకు ఇస్తున్న ఋణాలలో ఇది మూడవది. మొత్తం రు 120 కోట్లు ఇస్తానని బ్రిటన్ మాట ఇచ్చింది. బ్రిటిష్ హైకమీషనరు శ్రీ పాల్ గోర్-బూత్ భారత ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా సంతకాలు చేశారు.

ద్వితీయ ప్రణాళికకు బ్రిటన్ రు 107 కోట్లు ఇచ్చివున్నది. "భారతదేశపు మిత్రులు" నిర్వరచిన పథకాన్నను సరించి బ్రిటన్ నేడు ఈ ఋణం ఇచ్చింది.

ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు అధ్యక్షుని మరణం

యన్‌డోలా (ఉత్తరరొడీషియా), నవంబరు 9: ఉత్తర రొడీషియా ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ లారెన్సు కటిలంగూ నేటిరాత్రి మకాంబోకు అయిదుమైళ్ళ దూరంలో రోడ్డుప్రమాదములో మరణించారు. మిగిలిన అయిదుగురిలో ఇద్దరు గాయపడ్డారు.

ఆల్జీరియా నాయకులకు డీగోల్ విజ్ఞప్తి

తులూస్, నవంబరు 9: ఫ్రాన్సుఅధ్యక్షుడు డీగోల్ నిన్న ఆల్జీరియా విప్లవ నాయకులకు ఒక విజ్ఞప్తి చేస్తూ జెంటనే కాంతిచర్చల్లో పాల్గొనవలసిందిగా కోరారు. ఆల్జీరియావ్యవహారం ముగింపు దశకు వచ్చిందని ఒక సభలో చెప్పారు.

20 సెలవులు

త్రివేంద్రం, నవంబరు 9: కేరళలో 20 సెలవదినాలుంటాయని అధికార ప్రకటనవెలువడింది. ఇందులో మే దినోత్సవం కూడా చేరివున్నది.

బొంబాయి, నవం 10: గురువారం తెల్లవారుఝామున బోపిగి రైల్వేస్టేషనులో ప్రమాదమునకు గురి అయిన మద్రాసు-బొంబాయి ఎక్స్‌ప్రెస్ ఇవాళ మధ్యాహ్నం 1-26 అయినికోరియా టర్మినస్ (బొంబాయిలో) 6-30 గంటలు ఆలస్యముగా చేరింది.

కేరళ ముస్లింలీగు నిర్ణయం

ముఖ్యమంత్రి విచారం

త్రివేండ్రం, నవంబర్ 10: ప్రైవేటు సంఘటననుంచి తప్పుకోవాలని లీగ్ నిర్ణయించడం దురదృష్టకరమని ముఖ్యమంత్రి శ్రీ తానుపిళ్ళై వ్యాఖ్యానించారు. కలిసి మెలిసి పనిచేసినవారు విడిపోతూవుంటే, అది ఎప్పుడూ విచారకరమేనని విలేఖరులతో చెప్పారు.

కోయా వివరణ

తమ రాజీనామా గురించి శ్రీ మహమద్ కోయా ఇలా ప్రకటించారు:

"కేరళలో ప్రజాస్వామిక ఐక్యత నిలబెట్టేందుకు ముస్లింలీగ్ శాయశక్తులా కృషిచేసింది. కాని కాంగ్రెసు పెద్దలకుల కోర్కె చాలా వింతగా వుంది. వారు లీగ్ రాజకీయంగా హారకిరి చేసేసుకోవాలని కోరారు. నిజానికి లీగ్, ఎన్నడూ మత తత్వాన్ని ప్రోత్సహించలేదు. పైగా మతి సమైక్యతనే వాంఛించింది. ఈపరిస్థితులలో లీగ్ నిన్న తీసుకున్న నిర్ణయం తప్పనిసరి అయింది. ఇకనుంచి శాసన సభలో ప్రతిపక్షంగావుండి నిర్మాణాత్మక విమర్శనాత్మక, సహకారాన్ని ప్రభుత్వానికి ఇస్తుంది."

"1957 నుంచి నేను పార్టీ నాయకుడుగా ఈ ఐక్యతకై పాటుపడ్డాను. కేరళ క్షేమం గురించే ఇదంతా. కాని, కాంగ్రెసు ఎప్పుడూ తనదే పైచేయిగా వుండేట్లు వ్యవహరించింది. లీగ్ మాత్రం త్యాగాలు చేయాల్సివచ్చేది. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలలో లీగ్‌ను వ్యతిరేకించాలని కాంగ్రెసు నిశ్చయించింది. అయితే కాంగ్రెసులో కొన్ని తెలివైన వర్గాలున్నాయి. కాని వారికి అధిష్ఠానవర్గంముందు నోరు మెదిపే ధైర్యంలేదు. ఇప్పటి కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు కూడా ఐక్యతా విచ్ఛిన్నకుల వలలో పడ్డాడు."

"ప్రజా సోషలిస్టులు స్థానాలకోసం కాంగ్రెసుతో కలిశారు' నిజానికి వారిలో చాలామందికి పొత్తు కొనసాగాలనే వుంది."

"ఎన్నికలకు ముందు మా సభలలో కాంగ్రెసు అగ్రనాయకులు ప్రసంగించారు. కాని అ తరువాత మరచిపోయారు. మమ్మల్ని ప్రభుత్వంలోకి రావద్దన్నారు. సభాపతి పదవి ఇవ్వదలచారు. నిజానికి అదీ వద్దన్నాము ప్రభుత్వాన్ని బలపరుస్తామని మాట ఇచ్చాం. శ్రీ సీతీసాహెబ్ అకాల మరణం కొన్ని సమస్యలు తెచ్చిపెట్టింది. ఆ తరువాత కాబోయే సభాపతి లీగ్ నుంచి తప్పుకోవాలన్నారు. అందుకు కూడా అంగీకరించాం. ఇదంతా సుస్థిరమైన, ప్రజాస్వామిక ప్రభుత్వం కోసమే."

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం

వజ్రోత్సవ సందర్భంలో గ్రంథాలయ భవన నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 9: శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం వజ్రోత్సవాలు జరుపుకొనబోతున్న తరుణంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి, ఉత్సవాలు విజయవంతం చేయడానికి విరివిగా విరాళాలివ్వాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సాహిత్యాభిమానులకు, ప్రజలకు ఒకవిజ్ఞప్తి చేశారు.

సుల్తాన్ బజారులోవున్న శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం తెలంగాణాలోకల్లా అత్యున్నతమయిన గ్రంథాలయంగా పేరుపొందింది. వచ్చే డిశంబరుమాసంలో ఈ భాషా నిలయం యొక్క వజ్రోత్సవాలు జరుగనున్నాయి.

శ్రీ సంజీవయ్య తమ విజ్ఞప్తి ప్రకటనలో యింకా యిలా పేర్కొనేశారు.

తెలంగాణా ప్రజల విద్యావికాసాలకు, ఆంధ్ర ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఈభాషా నిలయం ఎంతో సేవచేసింది.

ప్రారంభంలో ఆర్భాటంతోను అసక్తితోను ముందుకువచ్చిన సంస్థలుఎన్నో మనకళ్ళముందు మాయమవడమో చితికిపోవడమో జరుగుతున్నాయి. స్వర్గీయ కొమరాజు లక్ష్మణరావుగారు, రాజా నాయిని వెంకటరంగారావుగారివంటి అధికారులచే సెలకొల్పబడ్డ, శ్రీ మాడపాటి హనుమంతరావు, డా॥ జి. రామకృష్ణరావు, శ్రీ రావిచెట్టు రంగారావువంటి మహనీయుల అదరాభిమానాలు పూరకొన్న ఆంధ్రభాషా నిలయం ఈనుయి

నదీజలాల సమస్య

రాష్ట్ర స్వతంత్రపార్టీ హెచ్చరిక

విజయవాడ, నవంబరు 6: 1951 లో జరిగిన నదీజలాల్ల ఒడంబడిక సక్రమమైనదని, దానికి సంబంధించినవారందరూ దానికి కట్టుబడి వుండాలని, ఆ ఒడంబడికను మార్చడానికి ప్రయత్నించడంవల్ల ఆంధ్రులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం నేడిచ్చిన పార్టీ కార్యాలయంలో సమావేశమై హెచ్చరించింది. గుల్జారీలాల్ నందా గట్టిగా 1951 ఒడంబడికకు కట్టుబడి వుండాలే కాని మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల ఒత్తిడికి లొంగరాదని కోరింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశ పథకం నిలుపు చేయవచ్చునన్న వార్తలపట్ల వీరు తీవ్రమైన ఆందోళన ప్రకటించారు. అదిలో ఉద్దేశించిన ప్రకారం ఈ ప్రాజక్టు నిర్మాణం కొనసాగింపజేయాలని, దీనికి మధ్యలో అడ్డు తగలడంవల్ల, చిరకాలంగా బాధలు అనుభవించిన ఆంధ్రకు అదునైన సమయంలో ఫలితాలు పొందకుండా చేయడము కాగలదని కూడా అన్నారు.

అమ్మకంపన్ను చట్టంలో ఈ మధ్య జరిగిన సవరణలను అమలుజరపరాదని మరొక తీర్మానం చేశారు. ఉయ్యూరు నుంచి పారీ టెక్నిక్ సంస్థను మార్చు చేయడంలో ఆంధ్రప్రభుత్వం వైఖరిని ఖండించారు. వెంటనే ఉయ్యూరులో ఈ సంస్థను పునరుద్ధరించాలన్నారు.

అధ్యక్షులు శ్రీ విజయవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షతను జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో శ్రీయుతులు ఎన్. జి. రంగా, జాగర్లమూడి చంద్రమౌళి, టి. కృష్ణమ్మనాయుడు, పులేటి శ్వేశ్వరరావు ఎన్. శంకరరెడ్డి, పి. రాజగోపాల నాయుడు ప్రభృతులు పాల్గొన్నారు.

కీరపండరీ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

మద్రాసు, నవంబరు 5: కృష్ణా జిల్లా మచిలీపట్నం, చిలకలపూడిలోని కీరపండరీక్షేత్రములో ప్లవనామ సంవత్సర కార్తీక శుద్ధ దశమి నవంబరు 17 శుక్రవారము మొదలు పూర్ణిమ బుధవారం 22 వ తేదీవరకు శ్రీ పాండురంగస్వామి వారి కార్తీక శుద్ధ ఏకాదశి బ్రహ్మోత్సవము జరుగుతుంది. 17 వ తేదీ ఉదయం విఠల్ నామపూజ, సాయంత్రము ఏనుగు అంబారీవుత్సవము, 18 వ బ్రహ్మోత్సవము, 19 వ పారన, 20 వ అఖండనామ సంకీర్తనలు, 21 సహస్రదీపారాధన, 22 వ ఉదయం సముద్రస్నానం, గోపాల కాలమహోత్సవము జరుగుతుంది.

ఒహైయోరాష్ట్రంలోని మాన్స్‌ఫీల్డు రబ్బరు కంపెనీ యజమానులు శ్రీ బయర్, శ్రీ షఫర్‌లు వారి ధర్మపత్నులు మద్రాసు వచ్చినప్పుడు మద్రాసు రబ్బర్ కంపెనీవారు వారికి స్వాగతం ఇచ్చారు. మద్రాసులో ఆటోమొబైల్ టైర్ ఫ్యాక్టరీ నిర్మాణంలో ఒహైయో కంపెనీ పాల్గొంటున్నది.

రాష్ట్రవార్తలు

మంగళగిరి ప్రాంతం దొంగలజబ్బు అరెస్టు

20 నేరాలలోని వస్తువుల స్వాధీనం

మంగళగిరి, నవంబరు 6: సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ వై. కృష్ణమూర్తి తనసిబ్బందితో ఒక దొంగలజబ్బు వద్దనుంచి మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర రాగానులలో జరిగిన 20 కేసులకు సంబంధించిన ఎలక్ట్రిక్ తీగలు, పెళ్లిగాఫీతీగలు, ఎలక్ట్రిక్ మోటర్లు, రేడియోసెట్లు, చేతి గడియారాలు పట్టుకున్నారు. ఈ సందర్భంలో రామిశెట్టి వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డహనుమంతరావు అనే వంటి, జొన్నలగడ్డ ప్రసాదరావు అనే బాబూరావు (బాబ్బిలి) నూతక్కి రామకోటి, షేక్ గాలిబ్ బట్టుపల్లి సాంబయ్యలను అరెస్టు చేశారు. వీరందరూ విద్యుచ్ఛక్తి శాఖలో పనివారని, ఇప్పుడా పనినుంచి వెళ్లిపోయారని తెలుస్తున్నది. ఈ సందర్భంలోనే ఇంకా దర్యాప్తు సాగుతున్నది.

మాచర్లలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోరు

మాచర్ల, నవంబరు: 6 ఈ నెల 1-వ తేదీ ఉదయం ఇక్కడి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోరుకు - గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. గుంటూరు అదనపు జిల్లా సెషన్సు జడ్జి, జిల్లా మేజిస్ట్రేటు అయిన శ్రీ కె. ఎ. అప్పలనరసయ్య ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. బాపయ్యచౌదరి (అడ్వొకేట్) సదస్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు కె. అప్పలస్వామి, జె. వి. సుబ్బారావుగార్లు ప్రసంగించిన తరువాత శ్రీ ఎ. డి. వి. రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ - ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల అవతరణోత్సవం రోజునే ఈ కోరును ప్రారంభించి నందుకు తమ సంతోషాన్ని వెల్లడించారు.

జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ పి. ఎం. రాధాకృష్ణయ్య మధ్యాహ్నం 12 గంటలనుండి ఛార్జి తీసుకున్నారు.

నర్సాపూర్ కమీషనర్ పుర ప్రముఖుల అభ్యర్థన

నర్సాపూర్, నవంబరు 8: నర్సాపూర్ పురపాలకసంఘం కమీషనర్, ఆయన పట్టణాని చేసిన ఉత్తమ సేవలకు సౌకర్యాల దృష్ట్యా ఆయనను ఇక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ చేయరాదని కోరుతూ ఎనిమిది పురపాలక సభ్యులు పురపాలక సంఘంవారు పటమాయయాజమాన కాంగ్రెసువారు, గ్రామపంచాయతీ సంఘం అధ్యక్షులు శ్రీ చెరుకూరి సంకరేశ్వరరావు వంటి ప్రముఖులు స్థానిక స్వపరిపాలన శాఖవారిని టెలిగ్రాముల ద్వారా అభ్యర్థించారు. (స్వ. వి.)

కాంగ్రెసులో కమ్యూనిస్టుల చేరిక

ఖమ్మం, అక్టోబరు 26: మధిర తాలూకాలోని బ్రాహ్మణపల్లి (ఖాల్సా) గ్రామానికి చెందిన కమ్యూనిస్టు ప్రముఖులు, రావుట్ల పుల్లయ్య, ఎక్కా గోపాలకృష్ణమూర్తి పార్టీతో తమ సంబంధాలను సంపూర్ణంగా తెగదెంపులు చేసుకొని, కాంగ్రెసు సభ్యత్వం కోసం, వైరా మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొజా నాగభూషణంగారికి వ్రాతపూర్వకంగా తెలియపరచారు. బ్రాహ్మణపల్లి గ్రామం, కమ్యూనిస్టులకు బలమైన కేంద్రంగా వుండటం విశేషం. పై ఇరువురే కాక, మరి ముగ్గురు శ్రీయుతులు కర్నాటి సత్యం, ఆర్. శ్రీనివాసరావు, సూర్యదేవర రాజయ్య తదితర ప్రముఖులు కూడా పార్టీతో తెగదెంపులు చేసుకున్నారు. ఈ ప్రాంతంలోనే యింకా చాలామంది పార్టీ సభ్యులు పార్టీ సభ్యత్వాలకు రాజీనామా లిస్తూ, కాంగ్రెసులో ప్రవేశించటానికి సిద్ధం అవుతూన్నారనీ, పార్టీ విచ్ఛిన్నకర కార్యకలాపాలతోనూ, నిర్మాణ తత్వంలేని సిద్ధాంతాలతోనూ విసుగెత్తియిలు చాలామంది సభ్యులు పార్టీకి దూరం అవుతున్నారనీ, మధిరతాలూకా కాంగ్రెసు ప్రముఖులు శ్రీ కొజా నాగభూషణంగారు అన్నారు. (స్వ. వి.)

రాజమండ్రిలో రౌడీ చర్యలు

రాజమండ్రి, నవంబరు 1: ఇటీవల పట్టణంలో చెలరేగుతూ వున్న సంఘవిద్రోహచర్యలు - ప్రభుత్వోద్యోగుల అజాగ్రత, లంచగొండి తనం, పట్టణ శాంతి భద్రతల రక్షణగురించి మొన్న సాయంత్రం పట్టణ యువజన కాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన, శ్రద్ధానంద ఘాటులో శ్రీ మామిడి అప్పారావు అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో పలువురు వక్తలు ప్రసంగిస్తూ - తమ తీవ్ర ఆందోళన వ్యక్తపరిచారు. ఈ వక్తలలో పట్టణంలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు వున్నారు.

మరొక సమావేశంజరిపి ప్రజారక్షణకు ఒక ఉప సంఘం నియమించాలని తీర్మానించారు. సర్వశ్రీ ముట్నూరి వెంకట సోమసుందరం - చేమకూర శ్రీనివాసరావు - కనుకు నాగన్న - రాయుపూడి రామకృష్ణ - తాడిమళ్ల తాతారావు - సభాధ్యక్షులు (కాం), శ్రీ జి. ఎస్. శాలాలీ దాస్ (కమ్యూ) యీ వక్తలలోవున్నారు. కొందరు తమ ప్రసంగంలో కొన్ని రౌడీ చర్యలను సంఘటనలను వివరించారు. (స్వ. వి.)

తూర్పు గోదావరి జిల్లాలో జనసంఘం అభ్యర్థులు

కాకినాడ, నవంబరు 7: కాకినాడ శాసన సభ నియోజకవర్గానికి శ్రీ బమ్మిడి చినకమలం, కాకినాడ పార్లమెంటు, కరప శాసనసభ నియోజక వర్గానికి శ్రీ పాట్ల లక్ష్మీనారాయణ జగన్నాథరాజు రానున్న ఎన్నికల్లో జనసంఘం అభ్యర్థులుగా పోటీ చేయగలరని జనసంఘం కాకినాడ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ కె. వి. రమణమూర్తి ప్రకటించారు. అనపర్తి, పిఠాపురం, తాళ్ళరేవు అభ్యర్థుల పేర్లు త్వరలోనే ప్రకటించగలమన్నారు. (స్వ. వి.)

బందరు వైదికధర్మ ప్రవర్తక సంఘం

బందరు, నవంబరు 6: ఇటీవల స్థాపించిన వైదికధర్మ ప్రవర్తక సంఘం యాజమాన్యాన శ్రీ మల్లేశ్వరాలయంలో ఈ మధ్యాన్న వేదసభ, పండితి సత్కారం జరిగినది. శ్రీ మండలీకం వెంకటశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు. సంఘం అధ్యక్షులు శ్రీ వేమూరి నృశింహశాస్త్రి, ఉపాధ్యక్షులు శ్రీ సర్వా కామేశ్వర శాస్త్రి, శ్రీ జంజాల సుబ్రహ్మణ్య శాస్త్రి వేదోక్త ధర్మాలను గురించి ప్రసంగించారు.

ప్రత్తిపాడు పంచాయతీ సమితి

కాకినాడ, నవంబరు 6: ప్రత్తిపాడు పంచాయతీ సమితికి, శ్రీ వరుపుల జోగిరాజు అధ్యక్షులుగా, ఏకగ్రీవంగా ఎన్నికైనారు. 6 గురు కోఆప్టు సభ్యుల ఎన్నికకూడా పోటీలేకుండా జరిగింది. పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎన్. వి. సుబ్బయ్యనాయుడు, ఈ ఎన్నికలు నిర్వహించారు (స్వ. వి)

చల్లపల్లి పంచాయతీ సమితి

బందరు, నవంబరు 6: చల్లపల్లి పంచాయతీ సమితి అధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ (చల్లపల్లి రాజావారుడు) ఉపాధ్యక్షులుగా శ్రీ ఘంటసాల లక్ష్మీనరసింహం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సహ సభ్యులుగా శ్రీయుతులు యార్లగడ్డ అంకినీడు ప్రసాద్, మేకానాంచారమ్మ, కర్రా వెంకయ్య, తెనాలి రాఘవయ్య, బొందలపాటి సీతామహాలక్ష్మమ్మ, మేడిశెట్టి వెంకటరెడ్డి ఎన్నికైనారు. నవంబరు 1 నుంచి సమితిగా ఏర్పడిన చల్లపల్లి పంచాయతీ సమితిలో 40 గ్రామాలు 30 పంచాయతీలు వున్నాయి. జనాభా 62,601. విస్తీర్ణం 98.70 మైళ్లు.

పోచంపాడు తెలంగాణ 'జీవనాడి'

గుల్జారీకి మూడుజిల్లాల ప్రజల విజ్ఞాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6: కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలనుండి చేలకొలది జనము శాసన సభ్యుల నాయకత్వమున నిన్న 'పోచంపాడు ప్రాజక్టు'ను పూర్తిగా మంజూరు చేయగోరుతూ ప్రదర్శనము చేశారు. పోచంపాడు ప్రాజక్టు తెలంగాణా ప్రాంతానికి 'జీవనాడి' లాంటిదని అన్నారు.

మూడుజిల్లాల పరిషత్‌ల అధ్యక్షులు, 3 జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీ, ఇతర రాజకీయ పక్షాలు, సాంఘిక సేవాసంస్థలు తమ ప్రాంతమున వెనుకబడిన తనాన్ని విశదము చేస్తూ విజ్ఞాపులను సమర్పించారు. 'పోచంపాడు లేని ప్రణాళిక శూన్యం' 'పోచంపాడు తెలంగాణాకు జీవన్మరణ సమస్య' '1951 ఒప్పందాన్ని గౌరవించాలి' అనే నినాదాలు మారుమ్రోగాయి. ఆ నినాదాలు, నినాదపలకాలు, జనమునుచూస్తే వారి కృతనిశ్చయం వ్యక్తమైంది.

పోచంపాడు ప్రాజెక్టు పలం దగ్గర కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పరిషత్ అధ్యక్షులు సమిష్టిగా పోచంపాడు ప్రాజక్టును వెంటనే మంజూరు చేయించవలసిందిగా కోరుతూ ఒక సమిష్టి విజ్ఞప్తిని సమర్పించారు.

నిన్న గుల్జారీ సంఘం సభ్యులు పోచంపాడు ప్రాజక్టు స్థలమును దర్శించారు. ప్రధాన ఇంజనీర్లు శ్రీ వి. ఆర్. వెంకట్రామన్, జి. ఎ. నరసింహారావు, మాజీమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, వావిలాల గోపాలకృష్ణయ్య, పి. నరసింగరావు, ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ జి. కె. ఎస్. అయ్యంగార్ వారివెంట వున్నారు.

కరీంనగర్‌లో గుల్జారీసంఘం సభ్యులకు కలెక్టరు శ్రీ సయ్యద్ నూరుల్ హసన్‌జాఫీ, జె. చొక్కారావు (జిల్లా పరిషత్ అధ్యక్షులు), శాసన సభ్యులు స్వాగతము చెప్పారు. జిల్లాలోని నీటిపారుదల సౌకర్యాల హీన స్థితిని వివరిస్తూ జిల్లా పరిషత్ తరపున ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

కరీంనగర్ నుండి పోచంపాడు చేరే వరకు దారిపొడుగునా గ్రామాల్లో స్వాగతతోరణాలు ఏర్పాటుచేసి విజ్ఞప్తులను సమర్పించారు. పోచంపాడు రహదారి బంగిరొల్లో గుల్జారీసంఘం విన్నపములను విన్నారు. ఆ తరువాత కమిషన్ పోచంపాడు ప్రాజక్టు నిర్మాణ స్థలమును సందర్శించారు. అక్కడ నుండి గ్రామాలవెంట ప్రాజక్టు వివరాలను, విశేషాలను తెలియజేశారు.

అనంతపురంలో నీటికొళాయిలు

అనంతపురం, నవంబరు 2: అనంతపురంలో కొత్తపూరు మొదటిరోడ్డు చివరినుండి 4 వ రోడ్డుద్వారా పోలీసు టయినింగు కాలేజివద్దకు పైపులైను, 12 పబ్లిక్ కొళాయిలు వేయుటకు రు 84 వేలున్ను, తడకలేరు రిజర్వాయరు నుండి "లేబర్ కాలనీ" ద్వారా రామనగరుకాలనీకి పైపులైను, 4 పబ్లికు కొళాయిలు వేయుటకు రు 23800 లకు అంచేవాలను, అనంతపురం మునిసిపల్ సాధారణ సమావేశం అక్టోబరు 31 వ మంజూరు చేసింది.

సమావేశానికి శ్రీ డి. పి. నరసింహులు శెట్టి (కౌన్సిల్ చైర్మన్) అధ్యక్షత వహించారు. 62 వ సంవత్సరమునుండి శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ మిడిల్ స్కూలును హైస్కూలుగా మార్చుటకు సమావేశము తీర్మానించింది.

జాతీయ సమైక్యతా సాధనలో విశ్వవిద్యాలయాల పాత్ర

స్నాతకోత్సవసభలో డా॥ జకీర్ హుస్సేన్ వివరణ

త్రివేండ్రం, నవంబరు 8: నవ సమాజ నిర్మాణానికి అనుగుణంగా విశ్వవిద్యాలయాల ఆశయాదర్శాలు మార్పు చెందాలని, పరిపాలనావ్యవస్థలోను, బోధనావ్యవస్థలోను యువకులను ఆదర్శపాయలుగా తీర్చి దిద్దే చైతన్యవంతమయిన మార్పు రావాలని బీహార్ గవర్నర్ డా॥ జకీర్ హుస్సేన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

కేరళ విశ్వవిద్యాలయ 34 వ స్నాతకోత్సవ సభలో మాట్లాడుతూ విశ్వవిద్యాలయ వ్యవస్థలో చాలాభాగాన్ని జాతీయ సమైక్యతకు వినియోగించాలని, ప్రజాస్వామ్యాన్ని కూకటి వేళ్ళతో సహా కూల్చే ప్రమాదాలను ఎదుర్కొనడానికి భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు పూనుకోవాలని, భారతదేశం పట్ల ప్రతి యువకునికి భక్తిగౌరవాలు ప్రేమాభిమానాలు ఉండేటట్లు విద్యాసంస్థలు కృషి చేయాలని శ్రీ జకీర్ హుస్సేన్ చెప్పారు.

రాజకీయవేత్తలు, దేశనాయకులతో పాటు విశ్వవిద్యాలయాలు దేశాన్ని నైతికమార్గంలో నడపడానికి కృషి చేయాలని, నైతికవ్యవస్థ లేకుండా జాతీయ సమైక్యత అనేది లేదని చెప్పారు. ప్రజలు సమష్టితత్వాన్ని అలవర్చుకునేట్లు చేయడానికి యువకులు కృషిచేయాలని డా॥ జకీర్ హుస్సేన్ అన్నారు.

దేశసంక్షేమానికి పశుసంపద అత్యావసరం

గోసంవరనోత్సవ సందర్భంలో ఉపరాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, నవంబరు 8: దేశసంక్షేమానికి అవసరమయే అభివృద్ధి ప్రణాళికలలో పశుసంపదకూడా చేరియుండాలని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడిక్కడ తెలియజేశారు.

గోసంవరన దినోత్సవ సందర్భంలో ఆకాశవాణి ద్వారా సందేశమిస్తూ పాలకు, పాలనుంచి తయారయే తదితర పదార్థాలకొరకు మనం మునుపటికంటె ఎక్కువగా గోవులమీద ఆధారపడుతున్నామని, ఎన్నో విధాలుగా మనకు తోడ్పడుతున్న గోవుపట్ల మన ఆదరాభిమానాలు తెలుపుకోవడం విద్యుక్తధర్మమని అన్నారు.

పాలు పుష్టికరమయిన ఆహారంగా గుర్తించి నప్పటికీ పశుసంపద మన దేశంలో చెప్పుకోదగినంత అభివృద్ధిపొందలేదని, దేశంలో చాలామంది ప్రజలు ఏదో ఒకరీతిగా గోవులమీద ఆధారపడి వుంటున్నారనే విషయం మరువకూడదని అన్నారు. మూడవ ప్రణాళికలో పశుగణాభివృద్ధిని వ్యవసాయంలో ఒక భాగంగా చేర్చారని, వ్యవసాయదారులు తక్కిన సౌకర్యాలతో పాటు పశుసంపదను కూడా సద్వినియోగపరచుకొని, అధికాహారోత్పత్తికి పాటుపడాలని చెప్పారు. మూడవ ప్రణాళికలో పశుగణాభివృద్ధికి, పాలవుత్పత్తి కేంద్రాలకు రు 90 కోట్ల వ్యయంతో కూడిన పథకాలు రూపొందించబడ్డాయని శ్రీ రాధాకృష్ణన్ తెలియజేశారు.

ఈ పథకాలతో రైతాంగానికి ప్రత్యేక సంబంధం వుందని, జాతీయ దాయంలో పశుసంపదయొక్క ప్రముఖ పాత్రను తెలియజేయడమే గోసంవర్ధన సప్తాహంయొక్క ముఖ్యోద్దేశమని ఉపరాష్ట్రపతి తమసందేశంలో వెల్లడించారు.

రాష్ట్రంలో రాగిసత్తు ఇత్తడికొరత

రాజమండ్రి వర్తక పారిశ్రామికుల విజ్ఞప్తి

రాజమండ్రి, అక్టోబరు 20: రాష్ట్రంలో పాతరాగి యిత్తడి-రాగి-సత్తు దొరకడం చాలా కష్టంగా వున్నదని, పరిశ్రమకు అంతరాయం మేర్పడకుండుటకు గాను పై లోహాలను ఎక్కువగా దిగుమతి చేసుకొని అంగ్రాకు ఎక్కువ కేటాయించాలనీ రాజమండ్రి వర్తక పారిశ్రామిక సంఘ వార్షిక సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ఇత్తడిరేకు వలయాలపై ఎక్సయిజు డ్యూటీ వున్నది. గనుక వాటిపై పేరే అమ్మకం పన్ను వసూలు చేయడం నిలిపివేయాలని అభ్యర్థించింది. చాలా బాధాకరంగావున్న అమ్మకం పన్ను చట్టం సవరణను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని అర్థించింది.

సమావేశానికి శ్రీ దేవతి రామమోహనరావు అధ్యక్షత వహించారు. క్రింది వారు నూతన కార్యవర్గానికి ఎన్నికైనారు.

శ్రీయుతులు సేట్ సంపత్కుమార్ జాంగ్ (అధ్యక్షులు), మద్దిరాజయ్య (ఉపాధ్యక్షులు), చెక్కా వెంకటేశ్వర్లు (కార్యదర్శి), మండవల్లి విశ్వనాథం (స. కా), మద్దుల తాతయ్య ఆండ్ సన్స్ (కోశాధికారులు), మద్దిరాజేశ్వరరావు, పాలసాబవల్లి సుందరం, మండవల్లి వెంకట్రావు, పోలాప్రగడ శ్రీరామమూర్తి, కనకల నాగేశ్వరరావు, కట్టోజు వరహాలు (సభ్యులు).

అక్కినేని నాగేశ్వరరావు సన్మాన సభ

ఏర్పాట్లకు అసమ్మతిగా పత్రికా రచయితలు నిష్క్రమణ

హైదరాబాద్, నవంబరు 6: వివిధ పత్రికలు, వార్తా సంస్థలకు చెందిన పత్రికా రచయితలు నిన్న సాయంత్రము లేడీ హైదరీ క్లబ్‌లో సినిమా నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావును సత్కరించుటకు ఆంధ్రప్రదేశ్ వైజ్ఞానికోత్సవముల సంఘం ఏర్పాటు చేసిన సభనుండి నిష్క్రమించారు.

పత్రికా ప్రతినిధులకని ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయనందున వారు ఖాళీగా వున్న రెండవ వరసలో కూర్చుంటామని అనగా ఒక వాలంటీరు అందుకు ఆక్షేపించి స్థానాలను ఖాళీ చేయవలసిందని అన్నాడు. ఈ విషయాన్ని సమావేశ నిర్వాహకులకు తెలిపి అసమ్మతి సూచకముగా పత్రికా రచయితలు క్లబ్‌నుండి వెళ్ళిపోయారు.

న్యూఢిల్లీ, నవంబరు 7: 1961-62 సంవత్సరానికి చెమిటివారికి మంజూరు చేసి ఉపకారవేతనాలకు 83 మంది అభ్యర్థులను ఎన్నిక చేసేటట్లుగా కేంద్ర విద్యాశాఖ పేర్లను ప్రకటించింది.

ఆర్డ్వాన్సు పొందండి
రు. 300, 600 లేక 1200 లను దినమునకు 50 న. పై., రు. 1 లేక రు. రెండు వంతున రెండుమాసాలు చెల్లించే పద్ధతిన పొందండి.
Sujata Private Ltd,
(40) Qutab Road, Delhi.

క్రమంతప్పక వాడండి
నీమ్ టూత్‌పేస్ట్
ఆధునిక టూత్ పేస్టులో వాడబడు అవసరమైన కొసరము లన్నింటితో కలసి, వేపలోని శక్తివంతమైన రాగములన్నియు పొందియున్న ఒకే ఒక టూత్ పేస్ట్
Neem TOOTH PASTE
కంకత్తా కెమికల్ కలకత్తా-21
NTP-192-TL
దక్షిణ ఇండియా ఆఫీసు:
5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

నల్లులను చంపును
ఏ.జీస్ బిటోసీలిన్-20
సాగ్‌సన్స్ కెమికల్ కో., మద్రాసు-21.

అందమైన షాంపూ...
రామణీయమైన కురులు — ఈ రెండూ
మీకు పామలివ్‌లో లభించును!

పామలివ్ షాంపూ మెరుగయిన కొబ్బరి నూనె కేశవర్ధకత ప్రత్యేకతనంచిన మిశ్రమము. అందుచేత దానిలో సమృద్ధియగు మరుగు ఆరోగ్యకరమగు కేశమును పెంపొందించు శక్తిగలదు. పామలివ్ చుండ్రును పోగొట్టి కేశమును శుభ్రపరచును. అది మీకు లక్షోదరకమును చేకూర్చి, ఆరోగ్యకరమగు కేశములు పెరుగుటకు తోడ్పడును. ఆధునిక భారత స్త్రీలు తమ శిరోజములు మనోహరముగా మిగిలిగలుగుటకు పట్టువలె మృదువుగా మందుటచే పామలివ్‌కు ప్రాముఖ్యత నిత్తురు.
పామలివ్ యొక్క సమృద్ధియగు మరుగు పొడుగాటి కేశములకు, అందము చేకూర్చును

శ్రీ దానంద్వారా గ్రామాలకు వసతులు

ప్రణాళికల మంత్రి విజ్ఞప్తి: చోడవరం, యలమంచిలి బ్లాకులు ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, నవంబరు 7: ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న ఉదయం చోడవరం పూర్వ విస్తరణ బ్లాకును ప్రారంభోత్సవంచేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు ఈసందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు. కె. కోడూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఇలపకూర్తి సత్యనారాయణ పతాకావిష్కరణచేశారు. జిల్లాకలెక్టరు శ్రీ పి. వి. రత్నం ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

ఈ బ్లాకుతో విశాఖపట్టణం జిల్లాలో మొత్తం 26 బ్లాకులు రెండు గిరిజనులకేలార్థ సాధక బ్లాకులు ఏర్పడ్డాయి.

పన్నులు బకాయిలేకుండా వసూలు చేసినందుకు కె. కోడూరు సమితిలోని 26 పంచాయతీ అధ్యక్షులకు పతకాలను బహూకరించారు.

యలమంచిలి సమితి

ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మొన్నను యలమంచిలి పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా కలక్టరు శ్రీ రత్నం పార్లమెంటు సభ్యులు శ్రీ మిర్తుల సూర్యనారాయణమూర్తి, శాసనసభ్యులు శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు, పంచాయతీసభ్యులు, పరిపరమిశుల అధ్యక్షులు, ఉద్యోగులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. సమితి అధ్యక్షు., ఉపాధ్యక్షులు శ్రీ పూటకూటి రామస్వామినాయుడు, పడమటకాశాజుశెట్టి నాయకులకు స్వాగతంచెప్పి, పుష్పమాలలు సమర్పించారు. సమితి సభ్యులను మంత్రికి ఎరుకచేశారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ సమితిఇచ్చే గ్రాంటులతోపాటు గ్రామస్థుల సహకారంతోను, శ్రమదానంతోను గ్రామీణులు అవసరమైన సౌకర్యాలు సమకూర్చుకోవాలని కోరారు, స్థానిక సరిస్థితులు ననుసరించి కుటీర పరిశ్రమలు కూడా నెలకొల్పుకోవాలన్నారు. పన్నుల బకాయిలు లేకుండా చూచుకోవాలన్నారు. సహకార సంఘాలద్వారా బావులు త్రవ్వకం, రైతులకు పరపతి సౌకర్యాలు సమకూర్చుకోవాలన్నారు. శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు వందన సమర్పణతో సభ ముగిసింది.

గత మాసం దసరా ఉత్సవాల సందర్భంలో చెన్నపురి ఆంధ్ర మహాసభవారు నిర్వహించిన నాటికల పోటీలలో శ్రీ మోదుకూరి సులైమాన్ రచించిన "కసాయిసుండె" నాటికను ప్రదర్శించిన-ఉత్తమ రచయిత (మోదుకూరి సులైమాన్). ఉత్తమనటి (కుమారి కె. సత్యవతి), ఉత్తమ ద్వితీయ నటుడు (రత్నశ్రీ), ఉత్తమ తృతీయ ప్రదర్శన (కసాయిసుండె)-మొత్తం బాలురుబహుమతులు గెలుపొందిన-సుల్తాన్ మిత్ర సమాఖ్య సభ్యులు.

రాష్ట్రంలో రాగిసత్తు ఇత్తడికొరత

రాజమండ్రి వర్తక పారిశ్రామికుల విజ్ఞప్తి

రాజమండ్రి, అక్టోబరు 20: రాష్ట్రంలో పాతరాగి యిత్తడి-రాగి-సత్తు దొరకడం చాలా కష్టంగా వున్నదని, పరిశ్రమకు అంతరాయం మేర్పడకుండుటకు గాను పై లోహాలను ఎక్కువగా దిగుమతి చేసుకొని అంగ్రాకు ఎక్కువ కేటాయించాలనీ రాజమండ్రి వర్తక పారిశ్రామిక సంఘ వార్షిక సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ఇత్తడిరేకు వలయాలపై ఎక్సయిజు డ్యూటీ వున్నది. గనుక వాటిపై పేరే అమ్మకం పన్ను వసూలు చేయడం నిలిపివేయాలని అభ్యర్థించింది. చాలా బాధాకరంగావున్న అమ్మకం పన్ను చట్టం సవరణను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని అర్థించింది.

సమావేశానికి శ్రీ దేవతి రామమోహనరావు అధ్యక్షత వహించారు. క్రింది వారు నూతన కార్యవర్గానికి ఎన్నికైనారు.

శ్రీయుతులు సేట్ సంపత్కుమార్ జాంగ్ (అధ్యక్షులు), మద్దిరాజయ్య (ఉపాధ్యక్షులు), చెక్కా వెంకటేశ్వర్లు (కార్యదర్శి), మండవల్లి విశ్వనాథం (స. కా), మద్దుల తాతయ్య ఆండ్ సన్స్ (కోశాధికారులు), మద్దిరాజేశ్వరరావు, పాలసాబవల్లి సుందరం, మండవల్లి వెంకట్రావు, పోలాప్రగడ శ్రీరామమూర్తి, కనకల నాగేశ్వరరావు, కట్టోజు వరహాలు (సభ్యులు).

లాభసాటి బేరం!
ఈ శ్రేష్టమైన క్షౌరపు బ్రష్ రాలా చౌక ధరకే
ఇరాస్‌మిక్ షేవింగ్ స్టిక్
బహుమాన ప్యాకెట్ మీరు కొన్నప్పుడు!
మీది నేడేతీసుకోండి... సరకు మితముగానున్నది!

ప్రముఖ పురుషులు ఇరాస్‌మిక్‌తో రోజూ క్షౌరం చేసుకుంటారు
ESC. 7A-X48 TL
లండన్‌లోని ఇరాస్‌మిక్ తరపున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి భారతదేశంలో తయారు చేయబడినది.

Printed and Published for Nageswara Rao states (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 &